మంత్రి దామోదరకు శివరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రమైన వట్‌పల్లిలో శ్రీ సద్గురు వెంకట కాజా 38వ ఆరాధన పురస్కరి ంచుకొని ఈనెల 9న శివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహకు వట్‌పల్లి మాజీ సర్పంచ్, శ్రీ సద్గు రు వెంకట కాజా ట్రస్టు మెంబర్ పట్లోళ్ల సంగారెడ్డి సోమవారం మంత్రి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజే శారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. 9 నుండి 13 వరకు జరగనున్న ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహిం చేందుకు అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. ఇంతకుముందే ట్రస్ట్ ఆధ్వర్యంలో పోలీసు, వైద్యం, ఇరిగేషన్, మిషన్ భగీరథ, అధికారులతో మాట్లాడి సూచనలు సలహాలను తెలియజేశామన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

మంగళవారం | 05 మార్చి 2024 | www.navatelangana.com

రాజకీయ కక్షలతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

నవతెలంగాణ-రాయపోల్



కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాజకీయ కక్షలతో రాష్ట్ర రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని.. ఎండ పోతున్న పంటలను రక్షించడానికి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో సైడ్ డ్రైనేజ్ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని, వారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం మరచి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను తప్పుపడుతూ కేసీఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేవలం రెండు పిల్లర్లు, మేడిగడ్డ బ్యారేజ్ ఒకటే కాదన్నారు. శ్రీరామ్ సాగర్ మిగులు జలాలు గోదావరి నదిలో వృథాగా పోతున్నాయని మేడిగడ్డ బ్యారేజ్ వద్ద కాపర్ డ్యాం నిర్మించి కృంగిపోయిన పిల్లలను మరమ్మతులు చేపట్టాలన్నారు. వెంటనే ఎత్తిపోతల ద్వారా ఎల్లంపల్లి, మిడ్ మానేరు ప్రాజెక్టులకు నీటిని తరలించాలన్నారు. దుబ్బాక నియోజకవర్గం వ్యాప్తంగా మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల ద్వారా రామయంపేట, కిష్టాపూర్, శంకరంపేట్, ఉప్పర్ పల్లి, దుబ్బాక కాలువల సహాయంతో గతంలో సాగునీరు అందించడం జరిగిందని, ఇప్పుడు వరి పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని, ఏప్రిల్ నెల వరకు వరి పంటలకు నీరు అవసరం ఉంటుందన్నారు. ఇప్పటికే కరెంటు కోతలు కూడా విధిస్తున్నారన్నారు. నిపుణులైన ఇంజనీర్ల చేత మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లను మరమ్మతులు చేపట్టి అనంతసాగర్, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులకు నీటిని తరలించి ఈ ప్రాంత రైతన్నలను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. అలాగే తిమ్మక్‌పల్లి గ్రామంలో 8 లక్షల జిల్లా పరిషత్ నిధులతో చేపట్టే సైడ్ డ్రైన్ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, తహసిల్దార్ దివ్య, పంచాయతీ రాజ్ ఏఈఈ రామ్ కుమార్, ఎంపిఓ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, ఎల్కల్ ఎంపీటీసీ వెంకటయ్య, యువజన విభాగం రాష్ట్ర నాయకులు రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సత్యం గౌడ్, వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్సీ విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన



నవతెలంగాణ-జహీరాబాద్

కొండా లక్ష్మణ్ బాపూజీ కళాశాలలో బీఎస్సీ చదువుతున్న విద్యార్థినులకు రెండ్రోజుల క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించినట్లు వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ తెలిపారు. జహీరాబాద్ మునిసిపల్ పరిధి చిన్న హైదరాబాద్ గ్రామంలో శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల రాజేంద్రనగర్ విద్యార్థులతో పిఆర్ఏ భాగస్వామ్య గ్రామీణ అంచనా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. విద్యార్థుల నాలుగేండ్ల బీఎస్సీ ఉద్యాన చదువులో భాగంగా రూరల్ హార్టికల్చర్ పని అనుభవ శిక్షణలో భాగంగా గత రెండు నెలలుగా చిన్న హైదరాబాద్ గ్రామంలో ఉంటూ వారికి కేటాయించిన రైతుల క్షేత్రాలకు వెళ్లి రైతులు చేపట్టే వివిధ యాజమాన్య పద్ధతులు మెలుకువలు తెలుసుకున్నారు. విద్యార్థులు కూడా కళాశాలలో నేర్చుకున్న వివిధ నూతన పద్ధతులను రైతులకు వివరించారు. గ్రామం యొక్క స్థితిగతులు రూపురేఖలు ముగ్గురూపంగా చిత్రపటంగా రూపొందించి ఏ ప్రాంతంలో ఏ ఏ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయో.. ఎక్కడ నీటి వసతి కలదో.. అలాగే ఎర్ర నేలలు నల్ల నేలలు వివిధ పంటలు, ప్రజలకు ఉపయోగపడే వివిధ ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించి వాటి ద్వారా అందే వివిధ లబ్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాల విద్యార్థులు శ్రీజారావు రక్షిత, వైష్ణవి, శ్రీ సాహితీ, శ్రీజ, వినీత, సుప్రజ, శ్రావణి, ఉషస్విని ,సంజమతి, శివాని, సౌమ్య, సంతోషిని రెడ్డి, రైతులు శివన్న, విష్ణువర్ధన్ రెడ్డి ,పాండు యాదవ్, మచ్చందర్ ,కృష్ణారెడ్డి ,నారాయణరెడ్డి, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

మేళాసంఘంలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

నవతెలంగాణ-మునిపల్లి



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో మండల పరిధిలోని మేళాసంఘం గ్రామంలో సీసీ రోడ్డు పనులను మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ సంగన్నతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే గ్రామాలభివృద్ధి జరుగుతున్నదన్నారు. కాగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే పలు అభివృద్ధి పనులు వేగవంతంగా చేస్తున్నదన్నారు. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఐదు వందలకే వంట గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్స్ ఉచిత కరెంట్, ఆరోగ్యశ్రీ లబ్ధి పెంపు లాంటి బృహత్కర కార్యక్రమాలను అమలుపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ కుమార్, యువ నాయకుడు ప్రదీప్ రెడ్డి, గ్రామ కార్యదర్శి వాణి, ఏఈ మధుకర్, మాజీ వార్డ్ మెంబర్ బాల్ రెడ్డి, గ్రామ నాయకులు రాజేందర్ రెడ్డి, మల్లేశం, సంగమేశ్, శ్రీను, రాజు, విజయ్ కుమార్, తదితరులు ఉన్నారు.

భూపాల్‌రెడ్డికి జహీరాబాద్ ఎంపీ టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-కల్హేర్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ టికెట్‌ను నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డికి ఇవ్వాలని బీఆర్ఎస్ కల్హేర్ మండల ఉపాధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్.యాకోబు అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ స్థాపించిన నాటి నుంచి భూపాల్ రెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉండి పదవులతో సంబంధం లేకుండా గెలుపోటములను లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమంలో నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని ముందుండి నడిపించారన్నారు. కాంగ్రెస్ కంచుకోట అయిన నారాయణఖేడ్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరవేసి గత రెండు పర్యాయాలు నియోజకవర్గానికి సేవలందించారన్నారు. ఇటీవల 23వలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారన్నారు. అయినప్పటికీ ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నారన్నారు. అంతేకాకుండా ఆయనకు నియోజకవర్గం పైనే కాకుండా బాన్సువాడ, ఎల్లారెడ్డి, జుక్కల్, కామారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాల్లో మంచి పట్టు ఉన్నదని.. కాబట్టి అధిష్టానం జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ టికెట్‌ను ఆయనకే కేటాయించాలన్నారు.

పీడీఎస్ బియ్యం తరలిస్తున్న వారిపై కేసు

నవతెలంగాణ-కొమురవెల్లి

అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని సీజ్ చేసి.. సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు తెలిపారు. సోమవారం రసూలాబాద్ శివారులో తనిఖీలు నిర్వహిస్తుండగా 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడ్డాయన్నారు. వాటతోఅక్రమ వ్యాపారం చేస్తున్న వ్యక్తులు కడమంచి తిరుపతి, జైన నరేష్‌లపై కేసు నమోదు చేశామన్నారు

కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శిగా మల్లేష్

నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డిలోని కేవీపీఎస్ జిల్లా ఆఫీసులో ఆదివారం జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా ఆఫీస్ బేరర్స్‌లోకి జిల్లా సహాయ కార్యదర్శిగా టి.మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్న కేవీపీఎస్ జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రాబోయే కాలంలో ఈ ప్రాంతంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాటాలు నిర్వహిస్తానన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడాల్సిన సమయం వచ్చిందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం, కుల వ్యవక్ష నిర్మూల కోసం, దళితుల్లో చైతన్యం నింపడానికి పెద్ద ఎత్తున కృషి చేస్తానన్నారు. అన్ని వివక్షలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున దళితులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తానన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ రాకకు సర్వం సిద్ధం

- జిల్లాలో రూ.2197కోట్లతో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవములు
- భారీ భద్రత వలయంలో సభా ప్రాంగణం
- సభాస్థలి నుంచి రెండు కిలోమీటర్ల మేర నిషేధాజ్ఞలు
- ఏర్పాట్లను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-పటాన్‌చెరు

జిల్లాలో నేడు(మంగళవారం) భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రానున్న నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గం పటేల గూడ గ్రామం ఎల్లంకి కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న ప్రధాని భారీ బహిరంగ సభ ఏర్పాట్లకు సర్వం సిద్ధం అయ్యింది. ప్రధాని మోడీ పార్లమెంటు ఎన్నికలకు ముందు పాల్గొంటున్న అధికారిక కార్యక్రమం కావడంతో బీజేపీ రాష్ట్ర శాఖ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. ఈ వేదిక నుంచే ప్రధాని మోడీ పార్టీ శ్రేణులకు పార్లమెంట్ ఎన్నికలపై దిశానిర్దేశం చేయనున్నారు. ప్రధాని మోడీ చరిష్మాతో అత్యధిక పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకునే దిశగా రాష్ట్ర బీజేపీ శాఖ పావులు కదుపుతోంది. బీజేపీ రాష్ట్ర శాఖ ఈసారి రెట్టించిన ఉత్సాహంతో ఆయా పార్టీలకంటే కదన రంగంలోకి ముందుగానే దూకి 9 పార్లమెంటు స్థానాలను ప్రకటించింది. ఎట్టి పరిస్థితుల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకునే దిశగా పార్టీ నాయకులను కార్యకర్తలను సమయతం చేస్తుంది. ఈ సభ ద్వారానే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని ప్రధాని మోడీ ఆధ్వర్యంలో పూరించి.. ప్రత్యర్థులకు సవాల్ విసరనుంది. బహిరంగ సభకు హాజరుకానున్న జనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేసింది. సభా ప్రాంగణం చుట్టూ భారీ కేడ్లు, ప్రధాని మోడీ భారీ కటౌట్లతో అందంగా ముస్తాబైంది. సభా ప్రాంగణం మొత్తం కాషాయం జెండాలుగా మార్చింది. ప్రధానంగా రెండు సభా వేదికలను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆధ్వర్యంలో ప్రధాని సభ ఏర్పాట్లను పరిశీలించారు. బీజేపీ ముఖ్య నాయకులు, కేంద్ర నాయకులు రానుండడంతో సభ వేదికలను ప్రత్యేకంగా తయారు చేశారు. భారీ భద్రత నడుమ మోడీ సభా ప్రాంగణానికి రానుండడంతో ప్రత్యేకంగా రెండు హెలిపాడ్లు ఏర్పాటు చేశారు. కేంద్ర, రాష్ట్ర బలగాలతో ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇప్పటికే సభా స్థలిని కేంద్ర బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. కాగా ప్రధాని మోడీ సభ ఏర్పాట్లను ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ రూపేష్ దగ్గరుండి పరిశీలి ంచారు. భారీ బందోబస్తు చర్యలను చేపట్టారు. సభకు రానున్న వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ కేటాయించారు. జిల్లా నాయకత్వం ప్రధాని మోడీ రానుండడంతో సంతోషం వ్యక్తం చేస్తూ మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని జిల్లా, రాష్ట్ర ముఖ్య నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు : కలెక్టర్

జిల్లాలో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని అనంతరం బహిరంగ సభకు హాజరవుతున్నట్టు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు ప్రధాని రాక సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నేడు, ఆకాశంలో ఎగిరే రిమోట్ కంట్రోల్ డ్రోన్లను నిషేధించినట్టు తెలిపారు. భద్రత ఏర్పాట్ల దృష్ట్యా ఇక్రీసాట్ పరిసర ప్రాంతాలలో ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు రెండు కిలోమీటర్ల మేర రెడ్ అలర్ట్ ప్రకటించినట్టు కలెక్టర్ వెల్లడించారు.

భార్యను చంపిన భర్తకు జీవిత ఖైదు

- రూ.1000 జరిమానా..

నవతెలంగాణ-దుబ్బాక

అనుమానంతో భార్య ఒంటిపై కిరోసిన్ పోసి నిప్పంటి హత్య చేసిన కేసులో నేరస్తునికి సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.రఘురాం యావజ్జీవ కారగార (జీవిత ఖైదు) శిక్షతో పాటుగా రూ.1000 జరిమానా విధించినట్టు సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ తెలిపారు. దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన గంట రవి సిద్దిపేట మండలం రావుల గ్రామానికి చెందిన గంట యాదవ్వ భార్యాభర్తలు. ప్రేమించి పెళ్లి చేసుకున్న రవి కొంతకాలంగా భార్య యాదవ్వను అనుమానిస్తూ కొట్టేవాడు. ఈ క్రమంలో 2017 జూన్ 27న ఉదయం 11 గంటలకు భార్య యాదవ్వ పై కిరోసిన్ పోసి నిప్పు పెట్టాడు. చుట్టుపక్కల వారు యాదవ్వను ఆస్పత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం మృతి చెందింది. మృతురాలి తల్లి ఎర్వల పోచవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై సుభాష్‌గౌడ్ కేసు నమోదు చేశారు. సీఐ నిరంజన్ పరిశోధన ప్రారంభించి నేరస్తున్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపారు. అప్పటి సీఐ పరశురాం గౌడ్ కేసు పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఆరోజు నుంచి నేటి వరకు సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులో ఈ కేసు విచారణ జరగగా సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.రఘురాం ఈ శిక్షను ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెల్లడించారు. ఈ కేసు ఇన్వెస్టిగేషన్ లో కీలక పాత్ర వహించిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు కానిస్టేబుల్ అంజిరెడ్డి, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ రాజమల్లు, దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగరాజులను పోలీస్ కమిషనర్ అనురాధ అభినందించారు. త్వరలోనే వారికి రివార్డు అందజేస్తామని తెలిపారు.

సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ కాదు..
ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచండి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానం పెట్టడం కాదని.. ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, అంగన్వాడి ఉద్యోగ భద్రత, జీతాలు పెంచాలని సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానం ప్రవేశపెడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. దానికంటే ముందు మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలన్నారు. ప్రతినెల జీతాలు, బిల్లులు రెగ్యులర్‌గా చెల్లించాలన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేసిన నేపథ్యంలో.. తమ ప్రభుత్వం వస్తే వారికి అండగా ఉంటామని కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే భరోసా ఇచ్చారని.. అలాంటిది ప్రస్తుతం అంగన్వాడీలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడం దారుణమన్నారు. అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు వ్యతిరేకమైన చర్యలు చేపడితే పోరాటాలు తప్పవని హెచ్చరించారు.

పెన్నార్ పరిశ్రమలో సీఐటీయూనే గెలిపించండి

- మెరుగైన వేతన ఒప్పందం సీఐటీయూతోనే సాధ్యం
- హక్కులను తాకట్టు పెట్టిన టీఆర్ఎస్కేవీని ఓడించండి
- పెన్నార్ గేట్ మీటింగ్‌లో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-రామచంద్రాపురం



ఈనెల 6న పెన్నార్ పరిశ్రమలో జరిగే కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూనే గెలిపించాలని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పరిధిలోని పెన్నార్ పరిశ్రమ ఎన్నికల గేట్ మీటింగ్ బహిరంగ సభను సోమవారం నిర్వహించారు. ఈ సభకు చుక్క రాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెన్నార్ పరిశ్రమలో గత రెండేండ్ల నుంచి కార్మికుల హక్కులను యజమాన్యానికి టీఆర్ఎస్కేవీ తాకట్టు పెట్టిందని ఘాటుగా విమర్శించారు. యజ మాన్యానికి పూర్తిగా లొంగిపోయారన్నారు. వేతన ఒప్పంద ఏరియర్స్, పీరియడ్ పోగొట్టిన చరిత్ర టీఆర్ఎస్కేవిది అని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం ఉంటే ఏదైనా చేయగలుగుతామని గత ఎన్నికల్లో ప్రచారం చేశారని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం వాళ్లది ఉన్నప్పటికీ.. ఏరియల్స్, పీరియడ్ ఎందుకు సాధించలేదని ప్రశ్నించారు. ఏ ఒక్క కొత్త సౌకర్యాన్ని కూడా ఈ అగ్రిమెంట్లో తేలేదన్నారు. కాని కార్మికులు సీఐటీయూను గెలిపించుకుంటే చారిత్రాత్మకమైన వేతన ఒప్పందాన్ని సాధించి పెడతామన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈ ఎన్నికల్లో సీఐటీయూను ఐఎన్‌టీయూసీ బలపర్చడం హర్షణీయమన్నారు.

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, ఇస్నాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ శ్రీశైలం, బండల్‌గూడా మాజీ సర్పంచ్ జయమ్మ, సీఐటీయూ జిల్లా నాయకులు బి మల్లేశం, కే.రాజయ్య, పెన్నార్ పరిశ్రమ శేషగిరి, త్రిమూర్తులు, శివపాల్, రెహమాన్ కిర్బీ నాయకులు వివిఎస్ రాజు, శాండవిక్ నాయకులు పాండురంగారెడ్డి, తోషిబా నాయకులు శ్రీనివాస్, పీపీఎల్ నాయకులు మధుసూదన్ తదితరులు మాట్లాడుతూ.. పెన్నార్ పరిశ్రమలో మంచి వేతన ఒప్పందం సీఐటీయూకే సాధ్యమన్నారు. కాబట్టి ఈనెల 6న జరగనున్న ఎన్నికల్లో సీఐటీయూనే గెలిపించాని కార్మికులందరికీ విజ్ఞప్తి చేశారు. పరిశ్రమలో టీఆర్ఎస్కేవీ గుర్తింపుగా ఉండి ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. వేతన ఒప్పందాన్ని మోసం చేసిందన్నారు. కార్మికులకు వేధింపులు విపరీతంగా పెరిగాయన్నారు. క్యాంటీన్ రేట్లు పెంచారనిన్నారు. కార్మికుల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదన్నారు. కార్మికుల సమస్యల మీద అవగాహన ఉన్న సంఘం సీఐటీయూ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, పెన్నార్ పరిశ్రమ నాయకులు రాజు, జయ కుమార్, పాండురంగారెడ్డి, రాజు గౌడ్, నారాయణ, ప్రసాద్, అర్జున్, శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లాకు ఏం చేశారని ప్రధాని పర్యటన?

- బీహెచ్ఎల్, బీడీఎల్, ఓడిఎఫ్, ఎల్ఐసి వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నందుకా..
- సంగారెడ్డి జిల్లాకు రైల్వే లైన్ మంజూరు చేయాలి
- మోడీ పర్యటన అడ్డుకుంటాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. జయరాజ్

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణ రాష్ట్రానికి, సంగారెడ్డి జిల్లాకు ఏం చేశారని ప్రధానమంత్రి మోడీ జిల్లాలో పర్యటన చేస్తున్నారని.. బీహెచ్ఎల్ బీడీఎల్, ఓడీఎఫ్, ఎల్ఐసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్నందుకా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. జయరాజు ప్రశ్నించారు. సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో జి.జయరాజు మాట్లాడుతూ.. నేడు(మంగళవారం) సంగారెడ్డి జిల్లా పటేల్ గూడాకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నారని.. అయితే సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు అమలు జరపకుండా కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందని పర్యటన చేస్తున్నారని ప్రశ్నించారు. పదేండ్ల కాలంలో సంగారెడ్డి జిల్లాకు తలమానిక్యాలైన బీహెచ్ఎల్, బీడీల్, ఓడీఎఫ్, ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, పోస్టల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తు కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ కార్మికులను ఉద్యోగులను రోడ్ల మీదకి నెట్టే ప్రయత్నం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. పదేండ్ల కాలంలో సంగారెడ్డి జిల్లాకు కనీసం రైల్వే లైన్ కూడా మంజూరు చేయలేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గాల్లో అత్యధికంగా వలసలు ఉన్నాయని వాటి నివారించడానికి కేంద్ర ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నదో చెప్పాలన్నారు. వెనుకబడిన ప్రాంతాలభివృద్ధికి ఏమైనా నిధులు కేటాయించారన్నారు. సంగారెడ్డి జిల్లాకు రైల్వేలైన్, సంగారెడ్డి వరకు మెట్రోరైలు మంజూరు చేయాలని వలసల నివా రణకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లాలో పర్యటించే హక్కు లేదన్నారు. పారిశ్రామిక జిల్లాసంగారెడ్డిలో లక్షలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని.. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె చేస్తే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి స్పందించలేదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్ జిల్లా కమిటీ సభ్యులు ఎం.యాదగిరి నాయకులు అశోక్ బాబురావు, రమేష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన ఖేడ్ ప్రాంతానికి కేంద్రం ఏం చేసింది?

- సీపీఐ(ఎం)ఖేడ్ ఏరియా కార్యదర్శి మానిక్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ లాంటి వెనుకబడిన ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం గత పదేండ్లలో ఏం చేసిందని.. సంగారెడ్డి జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన చేస్తున్నారని సీపీఐ(ఎం) నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి అతిమేల మానిక్ అన్నారు. దేశంలో వెనుకబడిన ప్రాంతాల్లో నారాయణఖేడ్ ఒకటని.. అటువంటి ప్రాంతాభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. బీజేపీకి ఓట్ల మీద ఉన్న ప్రేమ ప్రజల మీద లేదన్నారు. ఓట్లు దండుకోవడానికి మాత్రమే మోడీ పర్యటనని అన్నారు. అత్యధికంగా వలసలు నారాయణఖేడ్ ప్రాంతం నుంచి ఉన్నాయని.. వాటి నివారణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఖేడ్ ప్రాంత అభివృద్ధికి ఐదువేల కోట్లు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. రైల్వే లైన్, యూనివర్సిటీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్లు ఒక్కటే అభివృద్ధి కాదనిన్నారు. రోడ్లను చూపెట్టి అభివృద్ధి చేశామనడం సరైంది కాదన్నారు.



మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అపర్ణ పాటిల్

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పురపాలికలలో మున్సిపల్ చైర్మెన్‌పై నెలకొన్న ఉత్కంఠకు సోమవారం తెరపడింది. ఆర్డీవో వసంతకుమారి ఆధ్వర్యంలో 19 మంది కౌన్సిలర్లతో బీఆర్ఎస్ 26వ వార్డ్ కౌన్సిలర్ అపర్ణ పాటిల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. అయితే ఈ ప్రక్రియను కౌన్సిలర్ ఇంద్రమోహన్‌గౌడ్ బలపరచగా, కౌన్సిలర్ ఆకుల శివకుమార్‌తో పాటు మిగతా సభ్యులందరూ మద్దతు తెలిపారు. దీంతో అపర్ణ పాటిల్‌కు నియామక పత్రాన్ని ఆర్డీఓ అందజేసి.. ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అపర్ణ పాటిల్ మాట్లాడుతూ.. సదాశివపేట పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ తనకు సహకరించిన కౌన్సిలర్స్ ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సదాశివపేట పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుండి నడిపిస్తానని మీడియా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు, ఆర్డీఓ వసంత కుమారి, తహసీల్దార్ సరస్వతి, మున్సిపల్ కమిషనర్ ఉమా,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సదస్సును జయప్రదం చేయండి



నవతెలంగాణ-సంగారెడ్డి

మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలోని జెడ్పీ సమావేశ మందిరంలో మార్చి 7న టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 'దేశాభివృద్ధిలో మహిళల పాత్ర' అనే అంశంపై మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు బి. సాయిలు తెలిపారు. సోమవారం వివిధ పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి, విశిష్ట అతిధులుగా జిల్లా విద్యాధికారి ఎస్. వెంకటేశ్వర్లు, డిప్యూటీ సీఈవో జిల్లా పరిషత్ ఆర్. స్వప్న, ఆత్మీయ అతిథులుగా యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, టీఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్, ఎం.రాజశేఖర్‌రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, వై.జ్ఞాన మంజరి, యూటీఎఫ్ నాయకులు ఎం. సువర్ణ, ఎం, అమరేశ్వరి, బి.అరుణశ్రీ, టీవీ. రామలక్ష్మి, జి వైశాలి, వి. అనురాధ,లీల కుమారి టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహిళా సబ్ కమిటీ కన్వీనర్ లు పాల్గొంటారన్నారు. కాబట్టి ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు జే. కాశీనాథ్, ఎం.సువర్ణ, కోశాధికారి పి.శ్రీనివాసరావు, నాయకులు రామరాజు, భీమ్రావు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-దుబ్బాక

కుటుంబ కలహాలతో యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన దుబ్బాక పట్టణ కేంద్రంలో సోమవారం జరిగింది. ఎస్ఐ వీ.గంగరాజు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన అన్వేష్(33), మెహమూద దంపతులు. అన్వేష్ మోటార్ వైన్డింగ్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. అయితే గత కొంతకాలంగా వారిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రెండు నెలలుగా కిందట భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. దాంతో తీవ్ర మనస్థాపం చెందిన అన్వేష్ కిరాయి ఉంటున్న ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం ఆ గదిలోంచి దుర్వాసన వస్తుందని గమని ంచిన ఇంటి యజమాని.. పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి బాలరాజు ఇచ్చిన ఫిర్యా దు మేరకు భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెందిన తన కుమారుడు ఉరివేసుకొని చనిపోయినట్లు కేసు నమోదు చేసినట్టు ఎస్సై గంగరాజు తెలిపారు.

గీతం అధ్యాపకులకు ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులకు న్యూఢిల్లీలోని శాస్త్ర, సాంకేతిక పరిశోధనా బోర్డు (సెర్బ్) నుంచి రెండు ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టులు మంజూరయినట్టు ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. నెగటివ్ బ్రెస్ట్ క్యాన్సర్ స్టెమ్ సెల్‌లను లక్ష్యంగా చేసుకుని అధ్యయనం చేసే ప్రాజెక్టుకు రూ.65.06 లక్షలను మంజూరు చేసినట్టు తెలిపారు. స్కూల్ ఆఫ్ సైన్స్ లోని బయోకెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ రామారావు మల్లా ప్రధాన పరిశోధకుడిగా (పీఐ), అదే విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ పి.కిరణ్మయి సహ పరిశోధకురాలిగా (కో-పీఐ)గా వ్యవహరిస్తారన్నారు. అయస్కాంత, అయిస్కాంతం కాని పదార్థాల కోసం విద్యుదయస్కాంత విధ్వంసం చేయని విధానాన్ని అభివృద్ధి చేయడం కోసం రూ.32.40 లక్షల నిధులను స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతికశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ అంగాని ప్రధాన పరిశోధకుడిగా, డాక్టర్ రవికుమార్ గురజాడ సహ పరిశోధకుడిగా ప్రాజెక్టును మంజూరు చేసినట్టు వివరించారు. వాటికి అదనంగా, జీవప్రేరణతో, దూరం నుంచి నీటి లోపల నడపగల వాహనం రూపకల్పన, అభివృద్ధి కోసం ఐఐటీ, హైదరాబాద్ రూ.10 లక్షల నిధులను కేటాయించినట్టు తెలిపారు. జార్ఖండ్ (జంషెడ్ పూర్)లోని జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఎన్ఐటీ) చేపడుతున్న ఈ ప్రాజెక్టులో, స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డాక్టర్ ప్రఫుల్ల కుమార్ స్వైన్ సహ పరిశోధకుడిగా వ్యవహరిస్తారన్నారు. స్వీయ పరిశోధన, ప్రతిభలతో తాము చేపడుతున్న అధ్యయనానికి పరిశోధనా గ్రాంటులను జాతీయ సంస్థల నుంచి పొందిన అధ్యాపకులను ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం అభినందించారు.

నూతన మార్కెట్ కమిటీ చైర్మెన్‌కి శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-కొండాపూర్

సదశివాపేట మార్కెట్ కమిటీ నూతన చైర్మెన్‌గా నియమితులైనా సడాకుల కుమార్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కొండాపూర్ మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ సందగళ్ళ సునిల్, మండల జనరల్ సెక్రెటరీ నర్సింలు, వర్కి ంగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, మండల నాయకులు ఆయన్ను సోమ వారం ఘనంగా సన్మానించారు.



సీడీఎఫ్‌లో సత్తా చాటిన సంగారెడ్డి విద్యార్థులు



నవతెలంగాణ-సంగారెడ్డి

నారాయణ విద్యాసంస్థలకు సంబంధించి రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సీడీఎఫ్ పరీక్షలో సంగారెడ్డి నారాయణ విద్యార్థులు రాష్ట్రస్థాయి ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ లక్ష్మణ్, ఏజీఎ వల్లికుమార్ సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయటానికి ఈ పరీక్షలు నిర్వహించారన్నారు. భవిష్యత్తులో ఐఐటి జేఈఈ మెయిన్స్ లాంటి పోటీ పరీక్షలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ కనకరాజు, ఏడి. అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకలకు హరీశ్‌రావుకు ఆహ్వానం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 8న మహాశివరాత్రి సందర్భంగా సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామంలో గల శ్రీ జ్యోతిర్వాసు విద్యాపీఠం ఆలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించనున్నారు. ఈ మహాశివరాత్రి వేడుకలకు మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును, పటాన్చెరు శాసనసభ్యులు మహిపాల్‌రెడ్డిని ఆలయ ప్రధాన అర్చకులు మహేశ్వర సిద్ధాంతి, డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ప్రత్యేకంగా ఆహ్వానించారు.



శివాలయం స్థలం కోసం కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో శివాలయం స్థలం కోసం, కమ్యూనిస్టు నేత నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు చిలుముల విఠల్ రెడ్డి, జిన్నారం మండలం ప్రజా పరిషత్తు ప్రథమ అధ్యక్షులు కీర్తిశేషులు వెంకటేశం గుప్తల విగ్రహాల ఏర్పాటు కోసం అనుమతులు మంజూరు చేయాలని జిల్లా పాలనా యంత్రంగానికి జిన్నారం గ్రామ స్తులు సోమవారం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. జిన్నారం గ్రామపంచాయతీ పరిధి తాంబేలు గుట్ట పైన నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి 5 ఎకరాల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం నాయకులు భోజిరెడ్డి, ఎల్.సింహారెడ్డి,వి.రాజి రెడ్డి, జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, యం.నరసింహారెడ్డి, జి.రంగారెడ్డి, బి.మహేందర్ గౌడ్ బృందం పాల్గొన్నారు.



ఉద్యోగులు సమయపాలన పాటించాలి

నవతెలంగాణ-రాయికోడ్

ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించాలని లేనిచో వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని స్థానిక ఎంపీపీ మొగులప్ప అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మొగులప్ప అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా నూతనంగా ఎంపికైన ఎంపీపీని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రానున్నది వేసవికాలం కావున నీటిపారుదల శాఖ సిబ్బంది మండలంలోని పజలకు తాగునీటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్,ఎంపీడీవో రియాజ్, డిప్యూటీ తాసిల్దార్ విజయకుమార్, ఎంపీటీసీలు శివకుమార్ పాటిల్, నిరంజన్, లక్ష్మి, నవనీత, సత్యమ్మ పీఆర్ ఏఈ శశికుమార్, ఎంఈఓ శ్రీనివాస్, ఏపీవో నర్సింలు, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఈనెల 9న శంకుస్థాపన

నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రమైన వట్‌పల్లిలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఈనెల 9న తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ వైద్యులు దామోద రాజనర్సింహ భూమి పూజ చేపట్టనున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆసుపత్రి నిర్మాణం కోసం స్థల పరిశీలనకు మంత్రి అధికారులను ఆదేశించారని.. త్వరితగతిన స్థలాన్ని పరిశీలించి నివేదికను మంత్రికి అందజేశారన్నారు. దాంతో ఆ ఆసుపత్రి నిర్మాణానికి ఈనెల 9న మంత్రి శంకుస్థాపన చేపట్టనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

13న తై బజార్ వేలం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపాల్టీలో ఈనెల 13న తేదీన తై బజార్ వేలంపాట నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసక్తి గలవారు నాలుగో తేదీ నుంచి 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తైబజార్ రూ.10 లక్షలు, మేకల బజార్‌కు రూ.5 లక్షలు, ఎద్దుల బజార్‌కు రూ.2లక్షలు, పెద్ద మాంసం కోసం రూ.లక్ష డిపాజిట్ చేయాలన్నారు. ఈనెల12న సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని మంగపేట జిల్లా పరిషత్ హైస్కూల్ 2010-11 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి గురువులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. చిన్ననాటి బాల్య స్నేహితులు, చదువుల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో పూర్వ విద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అయోధ్యకు 400 మంది..

నవతెలంగాణ-జోగిపేట

శ్రీరామ మందిర్ దర్శన అభియాన్‌లో భాగంగా సోమవారం అందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని భక్తులు జోగిపేట నుంచి 400 మంది అయోధ్యకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్రీరామమందిర్ దర్శన అభియాన్ ఇంచార్జ్ మహేష్కర్ సుమన్, బీజేపీ నాయకులు బాలయ్య పాల్గొన్నారు.

సిద్దేశ్వర స్వామి ఆలయంలో పూజలు

నవతెలంగాణ-జోగిపేట



మండల పరిధిలో గల కన్సాన్ పల్లి శివారులోని సిద్దేశ్వర్ గుట్టపైన వెలసిన సిద్దేశ్వర స్వామి ఆలయంలో మాజి సర్పంచ్ మాణిక్ రెడ్డి దంపతులు సోమవారం అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ డిబి.నాగభూషణం, మాజి సర్పంచ్ యాదగౌడ్, నాయకులు చాపల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకలకు కేతకీ ముస్తాబు

- నేటి నుంచే కేతకీ బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- మొగలి వనం.. కేతకీ సంగమం
- భక్తుల రాక కోసం భారీ ఏర్పాట్లు
- బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు





నవతెలంగాణ-ఝరాసంగం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే సుప్రసిద్ధమైన శైవ క్షేత్రాల్లో ఒక్కటైన, దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను తిలకించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరు కానున్నారు. అందుకు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశానుసారం వివిధ శాఖల అధికారులతో జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రాజు ఇప్పటికే సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అందుకు అనుకూలంగా అధికారులు దాదాపు ఏర్పాట్లు చేశారు. ఇక్కడి అమృత గుండంలో స్నానం చేస్తే మంచి జరుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జాతీయ రహదారి 65 పై జహీరాబాద్ పట్టణం ఉంది. అక్కడి నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఝరాసంగం శ్రీ కేతకీ సంగమేశ్వర దేవాలయం ఉంటు ంది. ఆర్టీసీ వారు కేతకీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ప్రత్యేక బస్సులను జహీరాబాద్ డిపో నుంచి నడుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఆలయానికి ఈ సంవత్సరం ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ప్రాచీన స్థల పురాణం...

ఝరాసంగం క్షేత్రంలో శివ లింగాన్ని సాక్షాత్తు బ్రహ్మదేవుడు ప్రతిష్టించినట్లు ఇక్కడి స్థల పురాణాల ద్వారా తెలుస్తోంది. కృత యుగంలో సూర్య వంశానికి చెందిన కుపేంద్ర అనే రాజు చర్మ వ్యాధితో బాధపడుతూ ఉండేవాడు. తన వ్యాధి నివారణకు రాజు చేసిన ప్రయత్నం విఫలమయ్యింది. ఒకానొకప్పుడు రాజు ఈ ప్రాంతానికి వచ్చినపుడు ఇక్కడున్న కేతకీ వనంలో ఉన్న నీటి గుండంలో స్నానం చేశాడు. అప్పుడే అతనికి పూర్తిగా స్వస్థత చేకూరిందట. అదే రోజు రాత్రి రాజుకి సంగమేశ్వర స్వామి కలలో కనిపించి తానక్కడ ఉన్నానని, దానిని వెలికి తీసి ఆలయాన్ని నిర్మించమని ఆదేశించాడట. పరమేశ్వరుని ఆదేశం మేరకు రాజు స్వామికి ఆలయాన్ని కట్టించాడట. అక్కడున్న నీటి కుండాన్ని పుష్కరిణిగా మార్చి దానికి అష్ట తీర్థ మని, అమృత కుండంగా పేరు పెట్టినట్లు ఇక్కడి ఆదారాల ద్వారా అవగత మవుతోంది. గర్భాలయంలోకి చేరుకున్న భక్తులు శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారి దివ్య మంగళ లింగ రూపాన్ని దర్శించిన భక్తులు అపూర్వమైన ఆధ్యాత్మికానందానికి లోనవుతారు. మంజీర నదీతీరంలో వెలసిన ఈ స్వామిని సంగమేశ్వర స్వామి అని పిలుస్తారు. కేతకీ సంగమేశ్వర స్వామిగా పూజలందుకుంటున్న ఈ స్వామిని మొదట బ్రహ్మదేవుడు కేతకీ పుష్పాలతో కేతకి అంటే మొగలి పువ్వులతో పూజించాడట. అందుకనే ఈ స్వామిని కేతకీ సంగమేశ్వర స్వామి అని కొలుస్తున్నారు భక్తులు అని శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది.

ప్రచారంలో మరో చరిత్ర..

స్థల పురాణానికి సంబంధించి మరో పురాణ గాథ ఒకటి ప్రచారంలో ఉంది. పూర్వం కేతకీ అనే అప్సరస ఓ ముని శాపంతో కేతకీ మొగలి వనంగా మారిందట. దీంతో శాప విమోచనాన్ని కోరి ఆమె శివుడ్ని గురించి ఘోర తపస్సు చేయగా.. ఆమె భక్తికి మెచ్చిన శివుడు ఇక్కడ బాన లింగ రూపంలో వెలిశాడట. ఆ కారణంగా ఆ స్వామి కేతకీ సంగమేశ్వర స్వామిగా పూజాధికాలు అందుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే సృష్టి అనంతరం బ్రహ్మదేవుడు.. శివుడిని కేతకీ పుష్పాలతో ఆరాధించాడట. ఆ కారణంగా ఈ స్వామికి కేతకీ సంగమేశ్వర స్వామి అనే పేరొచ్చిందంటారు. ప్రధానాలయానికి వెనుక భాగంలో అమృత కుండం దర్శనమిస్తుంది. ఈ కుండంలో స్నానం చేసే వారి చర్మ రుగ్మతలన్నీ పోతాయని భక్తుల విశ్వాసం. అలాగే కాశీలోని గంగానదిలోని ఓ ఝర ఇక్కడ నీటికుండంలో అంతర్లీ నంగా కలుస్తుం దం టారు. ఆ కారణంగా ఈ క్షేత్రాన్ని దక్షిణ కాశీ అని కూడా పిల స్తారు. ఈ ఆలయంలో ఏటా మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహస్తారు. వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ ఉత్సవ శోభను స్వయంగా చూడాలే కానీ వర్ణింప శక్యం కాదు.

ప్రత్యేకించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సంగారెడ్డి జిల్లాపౌర సంబంధాల శాఖ వారితో పాటలు, చలనచిత్ర ప్రదర్శన, డ్రామావంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

చివరి భక్తుడి వరకు దర్శనం అందేలా బందోబస్తు



మహాశివరాత్రి రోజున చివరి భక్తుడి వరకు కేతకి సంగమేశ్వర స్వామి దర్శనం అందేలా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తాం. కేతకి బ్రహ్మోత్సవాల్లో భాగంగా డీఎస్పీ ఆధ్వర్యంలో 2 సిఐలు, 6 ఎస్ఐ లు, సుమారు 100 మంది సిబ్బంది పాల్గొననున్నారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు నిఘా వేయడం జరుగుతుంది.

– రాజేందర్‌రెడ్డి, ఝరాసంగం ఎస్ఐ

కార్యక్రమ వివరాలు...

మంగళవారం : శిఖర పూజ, పల్లకి సేవ,
బుధవారం : రుద్రాభిషేకం, కుంకుమార్చన,పల్లకి సేవ
గురువారం : సాయంత్రం శేష వాహన సేవ గ్రామం వీధుల్లో ఊరేగింపు
శుక్రవారం : మహాశివరాత్రి, అగ్ని ప్రతిష్ఠ,రాత్రి లింగోద్భవము
శనివారం : నంది వాహన సేవ, అగ్నిగుండం
ఆదివారం : పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, రాత్రి రథోత్సవం
సోమవారం : స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన
మంగళవారం : స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన
బుధవారం : లక్ష బిల్వార్చన, అన్నదాన కార్యక్రమం

కేతకి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



కేతకి సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. త్రాగునీరు, క్యూ లైన్, బార్కేట్లు, చలువ పందిళ్లు, పార్కింగ్ లాంటి సౌకర్యాలు కల్పిస్తున్నాం. మహిళలకు మొబైల్ టాయిలెట్స్, అమృత గుండంలో స్నానాలు ఆచరించే వారికి ప్రత్యేక చర్యలు చేపట్టాం. ఆలయంలో పూర సంబంధాల శాఖతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. బ్రహ్మోత్స వాలకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడపనున్నారు.

– శశిధర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి

ప్రధాని సభకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- సభకు వచ్చే వాహనదారులు నియమ నిబంధనలు పాటించాలి
- సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంగారెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో పటాన్‌చెరు, అమీన్‌పూర్ పోలీసుస్టేషన్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్టు సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఈనెల 5న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిల్లాలో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్న సందర్భంగా సోమవారం సాయంత్రం పటాన్‌చెరు ఎల్లంకి కళాశాలలో ఎస్పీ రూపేష్ విలేకరుల సమావేశం లో ఎస్పీ మాట్లాడుతూ.. పీఎం బహిరంగ సభా స్థలానికి చేరుకునే వాహన దారులు నిబంధనలు, ఆంక్షలు పాటించాలన్నారు. బస్సులలో సభాస్థలికి వచ్చే వారు కామారెడ్డి, రామాయంపేట, తూప్రాన్ వైపు నుండి మీటింగ్‌కు వచ్చే బస్సులు కండ్లకోయ వద్ద, సిద్దిపేట, గజ్వేల్ వైపు నుండి వచ్చే బస్సులు షామీర్ పేట్ వద్ద, మెదక్, నర్సాపూర్ వైపు నుండి వచ్చే బస్సులు గుండ్ల పోచమ్మ వద్ద, సంగారెడ్డి, జహీరాబాద్, జోగిపేట, వైపు నుండి వచ్చే బస్సులు ముత్తంగి ఎగ్జిట్ నెంబర్-3 వద్ద, హత్నూర, దౌల్తాబాద్ వైపు నుంచి వచ్చే బస్సులు ముత్తంగి ఎగ్జిట్ నెంబర్-3 వద్ద, హైదరాబాద్, లింగంపల్లి మీదుగా వచ్చే బస్సులు ముత్తంగి వద్ద (ఔటర్ రింగ్ రోడ్డు) ఎక్కి సుల్తాన్ పూర్ ఎగ్జిట్ నెంబర్-4 వద్ద దిగి, కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ మీదుగా ఎల్లంకి కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్లేస్‌కు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. కామారెడ్డి, రామాయంపేట, తూప్రాన్ వైపు నుండి కార్లలో మీటింగ్ కు వచ్చేవారు కండ్లకోయ వద్ద, సిద్దిపేట, గజ్వేల్ వైపు నుండి కార్లలో మీటింగ్‌కు వచ్చేవారు శామీర్‌పేట్ వద్ద, మెదక్, నర్సాపూర్ వైపు నుండి కార్లలో మీటింగ్‌కు వచ్చేవారు గుండ్ల పొచమ్మ వద్ద (ఔటర్ రింగ్ రోడ్డు) ఎక్కి, ముత్తంగి ఎగ్జిట్ నెంబర్-3 దగ్గర దిగి ఎడమ చేతివైపు సర్వీస్ రోడ్ ద్వారా రామేశ్వరం బండ దగ్గర గల పార్కింగ్ ప్లేస్ కు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. సంగారెడ్డి, జహీరాబాద్, జోగిపేట, వైపు నుండి కార్లలో మిటింగ్ కు వచ్చేవారు ముత్తంగి ఎగ్జిట్ నెంబర్- 3 వద్ద ఎడమ చేతి వైపు సర్వీస్ రోడ్ ద్వారా రామేశ్వరం బండ దగ్గర గల పార్కింగ్ ప్లేస్ కు చేరుకోవాలన్నారు. హత్నూర, దౌల్తాబాద్ వైపు నుండి కార్లలో మీటింగ్ కు వచ్చేవారు (ఔటర్ రింగ్ రోడ్డు) ఎడమ చేతివైపు సర్వీస్ రోడ్ ద్వారా రామేశ్వరంబండ దగ్గర గల పార్కింగ్ ప్లేస్ కు చేరుకోవాల్సి ఉంటు ందన్నారు. హత్నూర, దౌల్తాబాద్ వైపు నుండి కార్లలో మిటింగ్ కు వచ్చే వారు (ఔటర్ రింగ్ రోడ్డు) ఎడమ చేతివైపు సర్వీస్ రోడ్ ద్వారా రామేశ్వరం బండ దగ్గర గల పార్కింగ్ ప్లేస్‌కు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. మీటింగ్ కు వచ్చే బస్సులు తప్ప మరే ఇతర వాహనాలు సుల్తాన్ పూర్ ఎగ్జిట్ నెంబర్-4 వద్ద దిగరాదన్నారు. హైదరాబాద్, లింగంపల్లి మీదుగా మీటింగ్‌కు వచ్చే వాహనాలు ఏవి కూడా బీరంగూడ కమాన్ వైపు నుండి పటేల్ గూడవైపు వెళ్లరాదన్నారు. ఎలాంటి వాహనాలు సుల్తాన్ పూర్ ఎగ్జిట్ నెంబర్-4 నుండి (ఔటర్ రింగ్ రోడ్డు) ఎక్కరాదన్నారు. పోచారం కమాన్ నుండి ముత్తంగి (ఔటర్ రింగ్ రోడ్డు) కుడి చేతి వైపు సర్వీస్ రోడ్ లో ఎలాంటి వాహనాలు రావద్దన్నారు. జీఎంఆర్ ఫంక్షన్ హాల్ నుండి ఏపీఆర్ రోడ్డు ద్వారా పటేల్ గూడకు వెళ్ళే మార్గంలో ఎలాంటి వాహనాలు రావద్దని, పటాన్ చెరు నుండి ఇంద్రేశం వెళ్ళే వారు ముత్తంగి హరి దోషా వద్ద యు-టర్న్ తీసుకొని (ఔటర్ రింగ్ రోడ్డు) ఎడమ చేతివైపు సర్వీస్ రోడ్ ద్వారా ఇంద్రేశం వెళ్ళవలసి ఉంటుందన్నారు. ఇంద్రేశం గ్రామం నుండి పటాన్ చెరు వెళ్ళే వారు (ఔటర్ రింగ్ రోడ్డు) వద్ద రైట్ టర్న్ తీసుకొని సర్వీస్ రోడ్ గుండా వెళ్లే ఎన్ హెచ్-65 ద్వారా పటాన్ చెరు వెళ్ళవలసి ఉంటుందన్నారు. మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ నిబంధనలు అమలులో ఉంటాయన్నారు. సభా స్థలికి ఐదు కిలో మీటర్ల మేరకు యాంటీ డ్రోన్స్ నిబంధన ఉంటుందన్నారు. మూడంచెల భద్రతతో 2 వేల మంది పోలీస్ సిబ్బందితో భద్రతా చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ వెల్ల డించారు. స్కూల్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. సభా స్థలికి వచ్చే వారు ఎలాంటి వస్తువులు తీసుకురావద్దని, కేవలం మొబైల్స్ మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా పార్కింగ్ రూట్ మ్యాప్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సంజీవరావు, పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



108లో అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించాలి

ప్రజావాణిలో ఎస్ఎఫ్ఐ వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి

108లో అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజావాణిలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. 108 ఉద్యోగాల దరఖాస్తు కోసం ఇచ్చిన పేపర్ ప్రకటనల్లో రూ.20వేలు చెల్లించి ట్రైనింగ్ తీసుకోవాలని ఇవ్వలేదని.. కానీ ఇప్పుడు రూ.20,000 చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. డబ్బులు ఇచ్చాక కూడా ఉద్యోగం వస్తుందో లేదో తెలియదన్నారు. నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి ఉన్నది.. కాబట్టి తక్షణమే కలెక్టర్ స్పందించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ,అశోక్, ధనరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పనుల్లో వేగం పెంచాలి



నవతెలంగాణ-కొండాపూర్

నర్సరీల్లో మొక్కలు పెంచే పనులను వేగంగా పూర్తి చేసి, హరితహారం కార్యక్రమం ప్రారంభం వరకు పూర్తి స్థాయిలో మొక్కలు సిద్ధంగా ఉంచాలని ఎంపీడీవో జ్యోతిలక్ష్మి అన్నారు. మల్కాపూర్, దొబ్బకుంటా, గోపులారం, తెర్పోల్ గ్రామల్లో గల నర్సరీలను సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రకృతి వనాలు, పంచాయతీ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నర్సరీ పనుల్లో జాప్యం జరగకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా క్రీడా ప్రాంగణం పనులు చేయకపోవడంతో నర్సరీ ముందున్న స్థలంలోనే క్రీడా ప్రాంగణ పనులు రేపటి నుంచి నుంచి ప్రారంభం చేయాలని పంచాయతీ కార్యదర్శిలకు ఆదేశించారు. అనంతరం త్వరలో జరగనున్న ఎంపీ ఎలక్షన్ల కోసం పోలింగ్ బూత్‌లను సందర్శించి, కనీస వసతులు ఉన్నాయా లేవా అని పంచాయతీ కార్యదర్శులకు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీవో వీరప్ప, పంచాయతీ సెక్రటరీ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వన సేవకులు తదితరులు పాల్గొన్నారు.

7న బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని హెచ్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 7న బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హాజరు కానున్నారు. కాబట్టి నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్, మార్కెట్ కమిటీ చైర్మెన్, డైరెక్టర్లు,ఆత్మ చైర్మన్ మరియు డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్, మండల పార్టీ యువత అధ్యక్షులు తదితరులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పార్టీ నాయకత్వ పిలుపునిచ్చింది.



మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా కృపాకుమార్ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా సడకుల కృపా కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. పేట మార్కెట్ కమిటీ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మెన్‌తో పాటు వైస్ చైర్మెన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా విశ్వనాథ్ కళావతి, నరేందర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, చవాన్ సోమ్లా, శివకుమార్, సయ్యద్ యూసఫ్, మధుకర్ రెడ్డి, శైలేందర్ రెడ్డి, కిందుడ్ల శేఖర్, కొత్త లక్ష్మణ్ కుమార్, కొమ్మ రమేష్‌లతో వ్యవసాయ మార్కెట్ ఏడీ చాయ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. వ్యాపారులు, మార్కెట్ పాలకవర్గం రైతులకు న్యాయం చేసి మంచి పేరు తీసుకురావాలన్నారు. మార్కెట్ యార్డులో మౌలిక వసతులు కల్పి ంచి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంరెడ్డి, కొండాపూర్ ఎంపీపీ మనోజ్ రెడ్డి, కొండాపూర్ మండల అధ్యక్షుడుప్రభు, సదాశివపేట మండలాధ్యక్షుడు సిద్దన్న, మండల ఉపాధ్యక్షుడు దస్తూరి విట్టల్, సదాశివపేట పట్టణాధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, ఓబిసి అధ్యక్షులు అంజి, నాయకులు తుకారాం, కళ్యాణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి వినతులు వెల్లువ..

- జిల్లా నుమూలల నుంచి తరలివచ్చిన ఆర్జీదారులు
- ఆర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు



నవతెలంగాణ-మెదక్

ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తాయి.జిల్లా నలుమూలల నుంచి ఆర్జీదారులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 134 దరఖాస్తులు వచ్చాయి. అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు ఆర్జీదా రుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమ ంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

మంగళవారం | 05 మార్చి 2024 | www.navatelangana.com

మల్లన్న గుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలోని చేరిలా గ్రామంలో సోమవారం జరిగిన మల్లన్న జాతర ఉత్సవంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. మల్లన్న దేవుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మా నించి.. జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సల్ల మహేష్ యాదవ్‌తోపాటు యాదవ సంఘం సభ్యులు ఉన్నారు.

ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేయండి

- విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలి
- వేసవి నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి
- సర్కారు బడుల్లో మెరుగైన విద్యను అందించాలి
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

నవతెలంగాణ-మెదక్

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఉండి ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేయాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మెదక్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ యమున జయరాం రెడ్డి అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీడీఓ రఘు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే రోహిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదిక అంశాలను చదివి వినిపించారు. అందులో భాగంగా వెంకటాపూర్ తండా, రాయిన్ పల్లి, మక్తా భూపతిపూర్ తదితర గ్రామాల్లో తాగు, సాగు నీరు, విద్యుత్ సమస్యలు ఉన్నట్లు ఎంపీటీసీలు ప్రభాకర్, శ్రీహరి సభ దృష్టికి తీసుకొచ్చారు. వెంకటాపూర్ తండాలో తాగు నీటి ఇబ్బంది తీవ్రంగా ఉందని, గంటకు ఆరు బిందెలు నిండే పరిస్థితి లేదని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి కాలం నేపథ్యంలో సాగు తాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి సమస్య తీవ్రం ఉన్న చోట ఎంఎస్ఎస్ఓ ద్వారా బోర్లు, బోరు మోటార్లు, వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేస్తామని తెలియ జేశారు. అలాగే సర్కారు బడుల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిం చాలని, అందుకు అవసరమైన టీచర్లు ఎంత మంది అవసరం ఉన్నారో చెప్పాలని ఎంఈఓ నీలకంఠంకు చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని, మత్తు పదార్థాల రవాణాను అరికట్టేం దుకు కృషి చేయాలని ఎక్సైజ్ అధికారికి సూచించారు. కాగా ప్రజల సమస్యల గూర్చి చర్చించే సమావేశానికి ఫారెస్ట్ అధికారి రాకపోవడం పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. ఫారెస్ట్ సమస్యల పై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని, మరోసారి ఇలా జరిగితే సదరు అధికారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ ఛైర్మెన్ చిలుముల హనుమంత్‌రెడ్డి, ఎంపీడీఓ రఘు, మాచవరం సొసైటీ ఛైర్మెన్ సీతారామయ్య, వైస్ ఎంపిపి మార్గం ఆంజనేయులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పాఠశాల క్రీడాస్థలం అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి

- జిల్లా పరిషత్ సీఈవోకు వినతి పత్రం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ క్రీడా ప్రాంగణాన్ని గతంలో అక్రమ రిజిస్ట్రేషన్ చేసి.. ప్రస్తుతం ఆ స్థలంలో గ్రంథాలయ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని వెంటనే ఆ అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని జిల్లా పరిషత్ సీఈఓకు గ్రామ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ క్రీడా స్థలాన్ని 13 ఆగస్టు 2019న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పటి ఎస్ఎంసీ తీర్మానం లేకుండా.. గత పంచాయతీ కార్యదర్శి పద్మ నిబంధనలకు విరుద్ధంగా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ పేరిట గిఫ్ట్ డిడి చేశారని ఆరోపించారు. శతాబ్దాలుగా పాఠశాల ఆధీనంలో ఉన్న స్థలానికి (5-39)కు నకిలీ ఇంటి నెంబర్ సృష్టించి 566 గజాల స్థలాన్ని 23-7-2019న తప్పుడు యజమాన్య ధ్రువ పత్రం సృష్టించారన్నారు. అనంతరం తూప్రాన్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పంచాయతీ సిబ్బంది లైబ్రరీకి సంబంధించిన వ్యక్తులను మాత్రమే సాక్షులుగా రిజిస్ట్రేషన్ చేశారన్నారు. పాఠశాల స్థలం బదలాయింపునకు సంబంధించి విద్యాశాఖ మండల పరిషత్ జిల్లా రెవెన్యూ అధికారుల ఎలాంటి అనుమతులు తెలుసుకోకుండా పంచాయతీ కార్యదర్శి పద్మ ఏకపక్షంగా వ్యవహరించి గ్రంథాలయ స్థలం పేరుట అక్రమ రిజిస్ట్రేషన్ చేసిందన్నార. కాబట్టి ఆ రిజిస్ట్రేషన్‌ను రద్దుచేసి స్థలాన్ని పాఠశాలకు అందజేయాలని డిమాండ్ చేశారు. గ్రంథాలయ భవనాన్ని శిథిలావస్థలో ఉన్న పాత గ్రామపంచాయతీ భవనం తొలగించి అక్కడ నిర్మించేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మెన్ వెంకటేష్, కోదండ కష్ణ గౌడ్, కొత్త గంగాధర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఇనాం భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం



నవతెలంగాణ-మెదక్

ఇనాం భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం మాట్లాడుతూ.. రేగోడ్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 77, 78, 165, 166లలో దళిత కుటుంభ సభ్యులకు పూర్వీకుల నుంచి బ్యాగరి ఇనాములు ఉన్నాయన్నారు. వారు వారసత్వంగా వచ్చిన భూమిలో కబ్జాలో ఉండి పంటలు పండిస్తూ జీవనం కొనసాగిస్తు న్నారన్నారు. అయితే కొన్నేళ్లుగా భూమిని అనుభవిస్తున్నప్పటికీ ఇనాందారు పట్టా సర్టిఫికెట్లు పొందలే దన్నారు. ఇందుకోసం మూడేళ్లుగా ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ధరణి పోర్టల్ రాకముందు కనీసం వారి పేర్లు కాస్తు కాలంలో ఉండేవని, ఇప్పుడు పూర్తిగా తొలగించారన్నారు. కాస్తు బేగారి కుటుంబానికి ఇనాం పట్టా సర్టిఫికెట్లు జారీ చేయడానికి, తహశీల్దార్ కార్యాలయం ద్వారా రెవెన్యూ రికార్డులు వంశపారంకు సంబంధించినవి ఇతర అన్ని కాగితాలను ఆర్డీఓ కార్యాలయానికి సమర్పించామన్నారు. అయినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. మెదక్ ఆర్డీవో కార్యాలయం చుట్టూ అనేక సార్లు తిరిగినా ఫలితం లేకుండా పోయిందన్నారు. వంశపారంపర్యంగా బేగరి కుటుంబ సభ్యులు కాస్తు చేస్తున్న భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి సర్దార్, సంతోష్, నాయకులు అనిల్, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

పోడు హక్కు పత్రాలివ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.మల్లేశం
- మెదక్ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-మెదక్

పోడు హక్కు పత్రాలను ఇచ్చి భూ సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్‌కు సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. మెదక్ మండల పరిధిలోని రాయిన్పల్లి, అవుసులపల్లి గ్రామాల శివారులోని 229 సర్వే నెంబర్లో కాస్తులో ఉన్న రైతులకు పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇస్తామని హామీ ఇచ్చి ఆన్లైన్లో దరఖాస్తులు పెట్టించా రన్నారు. దరఖాస్తులు పెట్టించిన ప్రభుత్వం కేవలం గిరిజనులకు మాత్రమే పట్టాలు ఇచ్చి కాలయాపన చేసింద న్నారు. గత 80, 70 సంవత్సరాల నుండి రైతులు కాస్తులో ఉండి సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, రమేష్, లక్ష్మణ్, నయీముద్దీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పరిపాలనా అస్తవ్యస్తం

- సమయానికి రాని అధికారులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ఇన్‌చార్జి అధికారులను నియమించిన విషయం విధితమే. అయితే ఇన్‌ఛార్జి అధికారులు సరిగ్గా గ్రామానికి రాకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. సమస్య గురించి చెప్పుకుందామంటే అధికారులు ఏ సమయానికి వస్తున్నారో.. వెళ్తున్నారో తెలియని పరిస్థితి ఉన్నదని మండిపడుతున్నారు. సర్పంచుల పదవీకాలంను పొడగిస్తే పరిపాలనా సాఫీగా జరిగి ఉండేదని.. సర్పంచులు లేకపోవడంతో అధికారులు గ్రామాల్లో ఏ టైం కి వస్తున్నారో కూడా తెలియని దుస్థితి నెలకొన్నదని పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లేదా పదవీకాలం ముగియగానే వెంటనే సర్పంచ్‌లకు ఎన్నికలు నిర్వహిస్తే బాగుండేదని చెబుతున్నారు. ఇన్‌ఛార్జి అధికారులు గ్రామాలకు సరిగ్గా రాకపోవడంతో సమస్యలు పరిష్కారం కావట్లేదని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మంచినీటి సమస్య అధికంగా ఉన్నదని.. అధికారులకు చెప్పుకుందామంటే వారు ఎప్పుడు వస్తున్నారో తెలియని పరిస్థితి ఉన్నదని మండిపడుతున్నారు. గ్రామాల్లో రాత్రి వేళల్లో లైట్లు లేక చిమ్మని చీకటి నెలకొంటున్నదన్నారు. కాగా ఇన్‌ఛార్జి అధికారులు గ్రామాలకు వచ్చినా.. సమయానికంటే ముందే వారి సొంత ఊర్లకు వెళ్ళిపోతున్నారన్నారు. ఒక్కొక్క ఇంచార్జి ఆఫీసర్ మాత్రం మూడు, నాలుగు రోజులకు ఒకసారి ఊర్లను సందర్శిస్తున్నారన్నారు. దాంతో గ్రామాల్లో పాలన కుంటుపడుతున్నదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సర్పంచుల ఎన్నికలు జరిపించి ప్రజల కష్టాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు తప్పనిసరి

- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



నవతెలంగాణ-మెదక్

చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మెదక్ పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో సోమవారం ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలు పోలియో వ్యాధితో అంగవైకల్యం బారిన పడకుండా ఉండేందుకు ఐదేళ్లలోపు ఉన్న ప్రతీ చిన్నారికి రెండు పోలియో చుక్కలను తప్పకుండా వేయించాన్నారు. తల్లిదండ్రులు వేయించే రెండు పోలియో చుక్కలు పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి వెలుగుదివ్వెలుగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం సుధా, కౌన్సిలర్ శేఖర్, నాయకులు జీవన్ రావు, బొజ్జ పవన్, సుప్రభాత రావు, ముత్యం గౌడ్, తాహేర్, మన్సూర్ తదితరులు ఉన్నారు.

హామీలు వెంటనే అమలు చేయాలి



నవతెలంగాణ-మనోహరాబాద్

నెరవేర్చలేని హామీలిచ్చి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వెంటనే ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ మనోహరాబాద్ మండలాధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రానున్న లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు, బీజేపీకి పోటీ తప్పా.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు పోటీ కాదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం మానుకుని.. కుంగిన పిల్లర్లను మరమ్మతులు చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రైతులకు రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేయాలన్నారు. బీఆర్ఎస్‌పై, అలాగే తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం మానుకుని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిపెట్టాలని హితవు పలికారు. సాగునీరందక రైతులు అవస్థలు పడుతుంటే అది పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం కుంగింది అనే ప్రచారం చేయడమే ప్రధాన పనిగా పెట్టుకున్నదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయాలంటే కేవలం తెల్ల రేషన్ కార్డు ఉన్నవారే అర్హులని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెబుతన్నారని.. అందుకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్లరేషన్ కార్డులను అందజేయాలన్నారు. తెల్లరేషన్ కార్డులు లేని వారికి ఆరుగ్యారెంటీలు అందని ద్రాక్షగా మారిందని దాంతో రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్‌లో చాలా వరకు విద్యుత్ వినియోగదారులకు నష్టం జరుగుతున్నదన్నారు. తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో ఒక్క మనోహరాబాద్ మండలంలోనే సుమారు మూడు వేల మంది వినియోగదారులు దూరమయ్యారన్నారు. మండలంలో తొమ్మిది వేల మంది విద్యుత్ వినయోగదారులుండగా 4213 మందికి మాత్రమే ఉచిత విద్యుత్ పథకం అమలు జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డులు లేక మరో మంది వినియోగదారులు అనర్హులుగా మారారన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కూచారం గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి నరేష్‌ముదిరాజ్, మండల మైనార్టీ అధ్యక్షులు ఇర్ఫాన్ తదితరులు ఉన్నారు.

మల్లన్నకు అగ్నిగుండాలు, బోనాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో చేరిలా గ్రామంలో మల్లన్న దేవుడికి అగ్ని గుండాలు, బోనాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మల్లన్న దేవాలయం పునర్నిర్మాణం గావించి ఏడాది పూర్తైన సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభోపేతంగా ఈ వేడుకలను నిర్వహించారు. ప్రతీ ఇంటి నుంచి బోనంను పూజించి.. అగ్నిగుండాల్లో నుంచి ప్రవేశించి, ఒగ్గు కళాకారుల డోలు సప్పుళ్ల, నత్యాల మధ్య మల్లన్న దేవున్ని ఎత్తుకొని గుండాల చుట్టూ తింపి ఆలయంలోనికి ప్రవేశించారు. పక్కనే పోచమ్మ గుడి లోనికి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మల్లన్న గర్భగుడి ఆలయంలో మల్లన్న కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఒడిబియ్యాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. జాతరలో పాల్గొన్న ప్రజలకు యాదవసంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

కురుమ సంఘం ఆధ్వర్యంలో మల్లన్నకు బండ్లు, బోనాలు..

కురుమ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పుకున్న మల్లన్న దేవునిడికి అగ్నిగుండాలు, బోనాల బండ్లు మల్లన్న సమర్పించుకున్నారు. ఒగ్గు కళాకారులు వినూత్న రీతిలో డోలు సప్పుల మధ్య బోనాలు చేసి.. మల్లన్నకు ఒడిబియాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు సౌకర్యంగా నీడను, తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మెదక్

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట మరియు రామంతపూర్‌లో 2024-25 విద్యాసంవత్సరంలో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ఆరుగురు (బాలురు 3, బాలికలు 3) విద్యార్థులకు ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా గిరిజన అభివద్ధి అధికారి విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు 01-06-2017 నుంచి 31-05- 2018 లోపు జన్మించినవారై ఉండాలన్నారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారం నింపి రెండు ఫోటోలతో పాటు సంబంధిత తహసీల్దార్‌తో దవీకరించబడిన మీసేవ నుంచి పొందిన కులము, ఆదాయము, నివాస దవీకరణ సర్టిఫికేట్, విద్యార్థి పుట్టిన తేది దవీకరణ పత్రముతో పాటు తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం గ్రామ పరిదిలో రూ.1.50,000, పట్టణ పరిధిలో రూ.2,00,000 మించి ఉండొద్దన్నారు. ఒరిజినల్ దవీకరణ పత్రాలను విధిగా జతపరచాలన్నారు. దరఖాస్తు ఫారాలు కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన అభివద్ధి అధికారి కార్యాలయం పని వేళలో ఉచితంగా పొందొచ్చు అన్నారు. దరఖాస్తులను ఈనెల 11 సాయంత్రం 5 గంటల వరకు జిల్లా గిరిజన అభివద్ధి అధికారి కార్యాలయంలో స్వీకరిస్తారని.. ఈ నెల 14న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8328572779 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

- 108 సాయంతో జిల్లా ఆసుపత్రికి తరలింపు



నవతెలంగాణ-కొల్చారం

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన కొల్చారం మండలం కిష్టాపూర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన పసుల కుమార్, వెంకటాపూర్ గ్రామానికి చెందిన సుదర్శన్‌లు బైక్‌పై కిష్టాపూర్ నుండి పోతంశెట్టిపల్లి వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో హనుమాన్ బండల్ మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టడంతో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ వడ్ల రంగాచారితో పాటు పసుల కుమార్, సుదర్శన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న కొల్చారం పోలీసులు 108 సాయంతో క్షతగాత్రులను మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ప్రజల సౌకర్యార్థం ప్రజాపాలన సేవా కేంద్రాలు

నవతెలంగాణ-మెదక్



ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఎంపీపీ యమునజయరాం రెడ్డి, ఎంపీడీఓ రఘు తెలిపారు. మెదక్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయ పని వేళలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘు, వైస్ ఎంపిపి ఆంజనేయులు, ఎంపిటిసిలు ప్రభాకర్, శ్రీహరి, మానస, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నందిగామ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా ఎల్.పవన్ కుమార్, ఎంఈఓగా ఎల్.జారుష, ప్రధానోపాధ్యాయులుగా కే.దీక్షిత, ఉపాధ్యాయులుగా ఎస్.కె.సఫా, ఎస్.సాన్విక, ఎల్.సబిత, ఎల్.హాసిని, జి.నక్షత, ఏ.వైష్ణవి, ఎల్.అరవింద్, ఎస్.మణిశ్వర్, కె.శివగణేష్‌లు వ్యవహరించారు. కాగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.నాగలక్ష్మి, ఉపాధ్యాయులు బి.రాజయ్య, జి.ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతికి దరఖాస్తు చేసుకోండి : మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ- దుబ్బాక

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్) పథకానికి అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నెవనిత భూమిరెడ్డి సూచించారు. సోమవారం దుబ్బాక పురపాలిక కార్యాలయంలో లబ్దిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు (గృహజ్యోతి) పథకం అమలు కాని వారు కొత్తగా తమ దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయంలో అందించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్, కౌన్సిలర్లు దుబ్బాక బాలకృష్ణ గౌడ్,మట్ట మల్లారెడ్డి,కో ఆప్షన్ సభ్యుడు ఆస స్వామి,బీఆర్ఎస్ నాయకులు పల్లె రామస్వామి గౌడ్ పలువురున్నారు.

సకాలంలో ట్రేడ్ లైసెన్స్ పొంది పట్టణ అభివృద్ధికి సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి



నవతెలంగాణ - సిద్దిపేట

మున్సిపల్ పరిధిలో వ్యాపారం చేస్తున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, సకాలంలో ట్రేడ్ లైసెన్స్ పొంది పట్టణ అభివద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి సూచించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ పొందిన వ్యక్తి ప్రతి సంవత్సరం మార్చి 25 నుండి 30వ తేదీలోపు లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. లైసెన్స్ లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు కూడా వ్యాపారం చేయకూడదని సూచించారు.

ఎంపీతో ఒరిగిందేమీ లేదు

- బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు బిగుల్ల మోహన్



నవతెలంగాణ-బెజ్జంకి

ఎంపీ బండి సంజయ్ కుమార్‌తో కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు ఒరిగిందేమీ లేదని బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు బిగుల్ల మోహన్ ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎంపీగా ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల పరిష్కారం, అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాడని నమ్ముకుంటే..ఎన్నుకున్న ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశాడని మోహన్ ఎద్దేవా చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజా సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి పాటుపడే బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రజలు ఎన్నుకోవాలని మోహన్ విజ్ఞప్తి చేశారు.

సిసి రోడ్డు పనులను ప్రారంభం



నవతెలంగాణ-మర్కుక్

గ్రామాల అభివృద్ధి,ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ పాములపర్తి తిర్మల్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాములపర్తి గ్రామంలో ఎన్ఆర్జీఎస్ నిధుల నుండి రూ.20 లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ వార్డు సభ్యులు, క్రాంతి కుమార్, లక్ష్మణ్, సుధాకర్ గౌడ్ , రాజయ్య, కిషన్ , స్వామి , తదితరులున్నారు.

రెండవ రోజు పల్స్ పోలియో విజయవంతం : మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



.నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన లో సోమవారం రెండవ రోజు చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్స్ కు,ఎన్ సీసీ రిసోర్స్ పర్సన్స్, ఆశా, ఏ ఎన్ ఎం, వైద్య సిబ్బందికి పులిహోరాం అందజేశారు. పోలియో రహిత సమాజం కోసం చేపట్టిన పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం కావడం అభిందనీయం అని అన్నారు. శ్రీగిరి పల్లి ప్రభుత్వ దవాఖాన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు,స్థానిక నాయకులు ,దేవసాని వాసుదేవ్, ఎన్సిసి క్యాండిడేట్స్ శశివర్ధన్,సాగర్, ఆనంద్, శ్రవణ్ కుమార్, ఏఎన్ఎం స్వప్న అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మహిళలకు ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు



నవతెలంగాణ -జగదేవపూర్

చిన్న కిస్టాపూర్ గ్రామంలో ఉచిత మగ్గం వర్క్ శిక్షణ నాబార్డ్ వారి సహకారంతో మండలం పరిధిలోని చిన్నకిష్టాపురం గ్రామంలో మగ్గం వర్క్ మరియు ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై ఉచిత శిక్షణ ఏర్పాటు చేశారు. ఐ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్ ఎచ్ జి మహిళలకు 30 మందికి 20 రోజులపాటు ఈ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెర్ప్ ఏ పి ఎమ్ ఆనంద్, సీసీ నాగరాజు పంచాయతీ కార్యదర్శి రవి, సంస్థ డైరెక్టర్ రాజలింగం, వివోఏ మంగ ప్రారంభించారు. 20 రోజుల శిక్షణలో భాగంగా నేర్చుకునే మహిళలకు మధ్యాహ్న భోజనంతో పాటు వేయి రూపాయల స్టైఫండ్ అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రమాదవశాత్తు ఆయిల్ పామ్ తోట దగ్ధం



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన రైతు దుర్గరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ప్రమాదవశాత్తు ఆయిల్ పామ్ తోట దగ్ధం అయిందని గ్రామస్తులు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఆయిల్ ఫామ్ తోటను గత మూడు సంవత్సరాలుగా పెంచుతున్నాడు. పంట చేతికి అందే సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని మూడు ఎకరాల్లో 171ఆయిల్ ఫామ్ మొక్కలు కాలిపోవడం జరిగిందని తెలిపారు. చేతికి అందే సమయంలో పంట నష్టపోవడంతో రైతు బాధతో కన్నీరు పెట్టుకున్నారు. కాలిన ప్రదేశాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి సుద్దాల శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ కె.రమేష్ సిబ్బంది పి.రవి పరిశీలించారు.

ఎస్ఐని కలసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డిని బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు పాములపర్తి కర్ణాకర్ సోమవారం మర్యాద పూర్వకంగా కలసి పూలగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెద్ద బోయిని కరుణాకర్ మేకల శ్రీనివాస్, కొట్టాల శ్రీనివాస్,తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి రూ 10 వేల విరాళం



నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం ముంజ మౌనిక శ్రీనివాస్ దంపతులు రూ. 10,116 పదివేల నూట పదహార్లు విరాళం అందించినట్లు మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు. ఆలయ నిర్మాణానికి అన్ని రకాలుగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


కరాటేలో ప్రతిభ చాటిన గజ్వేల్ విద్యార్థులు



నవతెలంగాణ- గజ్వేల్

ఈ నెల 3న హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్ షిప్ పోటీలో బుడోఖాన్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ కు చెందిన గజ్వేల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సెంటిమెరి స్కూల్‌కి చెందిన శ్రీజ బంగారు పతకం, స్వాతి వెండి పతకం సాధించారు. నలందా స్కూల్‌కి చెందిన నర్సింహా వెండి పతకం, దేవాన్ష్ కాంస్య పతకం సాధించారు. వర్గల్ మండలం శాఖరం గ్రామానికి చెందిన వంశీ అనే యువకుడు బంగారు పతకం సాధించారు. విద్యార్థులను పాఠశాల సిబ్బంది, కరాటే మాస్టర్ నరేష్ మాస్టర్ (సిద్దిపేట డిస్ట్రిక్ కరాటే సెక్రటరీ) అభినందనలు తెలిపారు. ఉత్తరాఖండ్‌లో జాతీయ స్థాయి కరాటేలో ఎంపిక చేస్తారు.

మృతుని కుటుంబానికి ఉపసర్పంచ్ ఆర్థిక సాయం



నవతెలంగాణ -మిరు దొడ్డి

రుద్రారం గ్రామానికి చెందిన గట్టు శివవ్వ మృతిచెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్ళు కావడంతో అంత్యక్రియ లకు తన వంతుగా కొంత ఆర్థిక సహాయాన్ని గ్రామ ఉప సర్పంచ్ గుర్క పర్శరములు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేస్తే ఎంతో సంతృప్తిగా ఉంటుందన్నారు. వీరి వెంట తంగళ్ళపల్లి భైరవ చారి, శేఖర్, రెడ్డిపల్లి సురేందర్ రెడ్డి మరియు బత్తుల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులకు సత్వర పరిష్కారం : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారమార్గం చూపాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 42 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-మిరు దొడ్డి

దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామ సర్పంచ్ భారతి భూపతి గౌడ్ , అందే గ్రామ సర్పంచ్ చుక్క శంకర్, ధర్మారం గ్రామ సర్పంచ్ గుల్ల పుష్ప, బాగులు కాసులుబద్ చంద్రమౌళి, అల్వాల గ్రామ సర్పంచ్ కిష్టయ్య లక్ష్మీ నగరానికి చెందిన నర్సింహారెడ్డి సోమవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలన్నీ మరింత అభివృద్ధి చెందడానికి ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట మండలం తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), కాంగ్రెస్ నాయకులు ఆరెపల్లి రాజు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జగదేవపూర్

విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. జగదేవపూర్ మండలంలోని తిగుల్ జిల్లాలోని పరిషత్ ఉన్నత పాఠశాల (1998-1999) పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తిగుల్‌లో ఓ వ్యవసాయ క్షేత్రంలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 25 సంవత్సరాల తర్వాత వారంతా ఒక చోట చేరి కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ, యోగక్షమాలు పంచుకున్నారు. ఆట పాటలు డాన్స్ లతో సందడి చేశారు. ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని అన్నారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యాబుద్దులు నేర్పిన గురువులు మధుసూదన్, వెంకటేశం తదితరులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. నాటి ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంట్ లను అందజేసి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోట రమేష్, మాణిక్యం, మల్లేశం, కనకయ్య అశోక్, పంచాక్షరీ, నర్సిములు, భాస్కర్, కుమార్, రాఘవేందర్, నవీన్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు, కొండల్ రెడ్డి, రవి, సత్యం, బిక్షపతి, దేశమంతరెడ్డి, భాగ్య, మయూరి, అర్చన, కరుణమేరీ, గాయత్రీ, కవిత, సునీత, మౌనిక, శంకర్, కరుణకర్ రెడ్డి, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యపు వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ బస్తి దవాఖానలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారంతో కార్యకర్తలతో కలిసి బస్తీ దవాఖానాలను సందర్శించారు. ఈ సందర్భంగా గడిపే మల్లేష్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని బస్తీ దవాఖానలో సమయం తో పాటు విధులకు హాజరు కావడం లేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య దినదినం పెరుగుతున్నప్పటికి, వైద్యులు ఏమాత్రం సంబంధం లేనట్టుగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. సోమవారం డాక్టర్ అందుబాటులో లేదని, దవాఖానలో మందు గోలీలు లేవంటే ప్రభుత్వ వైద్య అధికారులకు ప్రజా ఆరోగ్యం పట్ల ఎంత శ్రద్ధ వుందో అర్థం అవుతుందని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, ఎగ్గోజు సుదర్శన్ చారి, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, ఎండి అక్బర్ పాల్గొన్నారు.

పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

- మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కష్ణారెడ్డి



నవతెలంగాణ- మద్దూరు

పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి.పాఠశాలలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని.మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఎగ్జామ్స్ కిట్లను పంపించడంతో. ఆయన మండలంలోని నర్సాయ పల్లి, సలాక్ పూర్, గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ..జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు. ఎగ్జామ్స్ కిట్లను అందించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ రాకేష్ రెడ్డి, ఎంఈఓ మొగుళ్ల నరసింహారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, మద్దూరు సర్పంచ్ల ఫోరం తాజా మాజీ అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు మంతెన బాల్ రెడ్డి, ఆనందం, పోతుగంటి రవీందర్, ఎల్లయ్య, మంతెన భరత్ రెడ్డి, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ప్రచారాల నిర్వహించుకోవాలి

- తొగుట సిఐ లతీఫ్



నవతెలంగాణ-కొండపాక

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల సమయంలో ఆయా పార్టీల వారు ప్రశాంత వాతావరణంలో ప్రచారాలను నిర్వహించుకోవాలని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. కొండపాక గ్రామపంచాయతీలో పలు పార్టీలకు చెందిన నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ పలు సూచనలు చేశారు. ఎలాంటి గొడవలకు పాల్పడకుండా స్వేచ్ఛపూరిత వాతావరణం లో ప్రచారం నిర్వహించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి రమేష్, కిషన్ పరశు రాములు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భాను బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణారెడ్డి, రేపాక స్వామి తదితరులు పాల్గొన్నారు

మండల పరిషత్‌లో ప్రజా పాలన సేవా కేంద్రం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ఆరు గ్యారంటీలను అందించడం కోసం దరఖాస్తు చేయని వారికి ప్రజా పాలన సేవ కేంద్రాన్ని సోమవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకం లో జీరో కరెంట్ బిల్లులు, ఉచిత గ్యాస్ నమోదు కానీ లబ్ధిదారులు వినియోగించుకునేలా సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపాల్ రెడ్డి , ఆపరేటర్ శ్రీనివాస్, రాకేష్ ఉన్నారు.

సెల్‌ఫోన్ పోతే సీఈఐఆర్ లో నమోదు చేయాలి

- 63 ఫోన్లను రికవరి చేసి బాధితులకు అప్పగించిన సీపీ. అనురాధ

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సెల్ ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్‌లో డాటా నమోదు చేయాలని అప్పుడే ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని సీపీ. డాక్టర్ అనురాధ అన్నారు. సోమవారం సీపీ ఆఫీస్ లో ఆమె గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన 63 ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సర కాలంలో 440 సెల్ ఫోన్లను సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సీఈఐఆర్ పోర్టల్ లో 2100 మంది సెల్‌ఫోన్‌లు పోయినట్లు నమోదు చేసుకున్నారని, 657 సెల్ ఫోన్లు ట్రేస్ అవుట్ చేయడం జరిగిందని అన్నారు. మిగతా ఫోన్లు కూడా త్వరలో ట్రేస్ ఔట్ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందన్నారు. సెల్‌ఫోన్‌లు పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, లేదా మీసేవా కేంద్రానికి వెళ్లి ఆఆఆ.ఎవఱఱ.ౌఎఱ.ఱఅ అనే వెబ్‌సైట్లో లాగిన్ అయి వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది స్వప్న, శ్రీకాంత్, మల్లేశం, రమేష్ పాల్గొన్నారు.

దేవులపల్లి రమేశ్ కు గుఱ్ఱం జాషువా పురస్కారం



నవతెలంగాణ -నంగునూరు

పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా స్మారక కళాపరిషత్ 36 వార్షికోత్సవం సందర్భంగా జాతీయస్థాయి కవి సమ్మేళనంలో నంగునూరు మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి రమేశ్ పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ సంస్థ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తంగా కవి సమ్మేళనం జరిగింది. ముఖ్యఅతిథిగా పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, సుప్రసిద్ధ కవి వైస్ చాన్స్ లర్ డాక్టర్ బిక్కి కృష్ణ, సినీగేయ రచయిత డాక్టర్ పి. యోహాను, అంతర్జాతీయ వ్యవస్థాపక చైర్మన్ కుసుమ ధర్మన్న, కళా పీఠం అధ్యక్షురాలు డాక్టర్ రాధా కుసుమ, డాక్టర్ జల్దీ విద్యాసాగర్ హాజరయ్యారు. వారి చేతులు మీదుగా జాతీయ కవి సమ్మేళనంలో సాహిత్య సేవ చేస్తున్నందుకు గాను రమేశ్ ను గుర్తించి ఘనంగా సన్మానించి అభినందించారు. రచయిత, తెలుగు అతిథి ఉపాధ్యాయుడు దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ తెలుగు బాషా గొప్పతనాన్ని నేటి విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. మన తెలుగు భాష కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సేవను గుర్తించి సాహిత్య పురస్కారం ఇచ్చినందుకు గుర్రం జాషువా కళాపరిషత్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవి రామ కోటేశ్వరరావు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కవులు, కళాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాటలు బోధించి ఆకట్టుకున్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలుగా కర్రె లాస్య మండల విద్యాధికారిగా మాదం రుత్విక్ వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తరగతి గదిలో మీ అనుభవాలను నెమరు వేసుకుంటూ భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు చేస్తూ మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాశ్, శ్రీధర్, స్వప్న శ్రీనివాస్, కవిత , సి అర్ పి హరిక్రిష్ణ మరియు పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మెన్ వేణుగోపాలాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక కాకతీయ టెక్నోస్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవమును విద్యార్థులు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులైన వారికి ఈ జ్ఞాపకాలు పది కాలాలపాటు గుర్తుకు ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయుడు భావిభారత సమాజ నిర్మాత అని అన్నారు. విద్యార్థి జీవితం తరగతి గదిలో నిర్మితమై ఉంటుందన్నారు. ఇలాంటి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన విద్యార్థులందరూ భవిష్యత్తులో వారు సమాజ సేవకై అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్‌గా విష్ణు ప్రియ, డీఈవోగా మహన్య, కరస్పాండెంట్‌గా అక్షిత వ్యవహరించారు. అనంతరం ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులను అందించారు. విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సమస్యలను తెలుసుకున్నామన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన నాయకులు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన గజ్వేల్ తహసిల్దార్ శ్రీనివాస్‌ను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మూడో వార్డు కౌన్సిలర్,లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం తహసీల్దారును కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజల నుండి అధికారులకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో సంపూర్ణ సహకారాలు లభిస్తాయన్నారు. పేద ప్రజలకు తమ లక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తోచిన సహాయాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. వారి సన్మానానికి స్పందించిన తహసిల్దార్ పేద ప్రజల సమస్యల పరిష్కరించడమే తమ ధ్యేయమన్నారు. వారితో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుర్రె మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆత్మరక్షణకు కరాటే ఆయుధం వంటిది : మాస్టర్ శ్రీకాంత్



నవతెలంగాణ -దుబ్బాక

బాలికలు, మహిళల ఆత్మ రక్షణకు కరాటే విద్య ఓ ఆయుధం వంటిదని, ఈ విద్యను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నేర్చుకోవాలని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ అన్నారు. బాలికలు, మహిళల రక్షణ కోసం ఈ కరాటే విద్యను గత కొన్నేళ్లుగా దుబ్బాక పరిసర ప్రాంతాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్టు ఆయన చెప్పారు. హైదరాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో జరిగిన ఇన్విటేషన్ నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ కరాటే పోటీల్లో 21 మంది దుబ్బాక విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 5- గోల్డ్, 4- సిల్వర్,11- బ్రౌంజ్ పథకాలను సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, జిఇసిఓ ముక్తేశ్వరి, మాస్టర్ సురేందర్, రామక్క పేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల హెచ్ఎం సిహెచ్.ఉషా కిరణ్, పిడి పద్మ, చెల్లాపూర్ హెచ్ఎం శ్రీనివాస్ రావు, నాగేందర్ గౌడ్ విద్యార్థులను అభినందించారు.

మొగిపురుగు నివారణకు తొలి దశలో సస్యరక్షణ



నవతెలంగాణ-తొగుట

మొగి పురుగు నివారణకు తొలి దశలో సస్యరక్షణ చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ సూచించారు. సోమవారం లింగంపేట గ్రామంలో వరి, కీర పంటలను ఏరువాక కేంద్రం శాత్రవేత్త విజయ్ కుమార్, వ్యవసాయ అధికారి మోహన్ పరిశీలించారు. వరి పొలంములలో మొగి పురు గు ఉధృతి సలెఫ్డ్ ఇంజురీ, నాచు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొగి పురుగు నివారణకు తొలి దశలో క్లోరనట్రా నీలి ప్రోల్ 0.4 గుళికలు ఎకరాకు 4 కేజీలు, లేదా కార్తప్ హైడ్రో క్లోరైడ్ 4 గ్రా. గుళికలు ఎకరాకు 8 కిలోలు వాడాలని సూచించారు. లేదంటే ఫైప్రోనిల్ గుళికలు 6 కేజీలు, కట్ప హైడ్రోక్లోరిదే 50 శాతం ఎస్పీ అనె మందుని ఎకరాకు 400 గ్రాములు, క్లోరనెరనిని ప్రోల్ 18.5 ఎస్ సి మందుని 60 ఎం.ఎల్ ఎకరాకు, ఎసిఫేట్ 400 గ్రాములు వాడాలని తెలిపారు. నీటితో పాటు వేప నూనె 1500 పిపిఎం ఎకరాకు ఒక లీటర్ కలిపి పిచికారీ చేయాలి, సుల్ఫీడ్ ఇంజురీ నివార ణకు పొలమును తడి, పొడి విధానంలో ఆరపెట్టాలన్నారు. ఫార్ములా 6 మందును 5 గ్రా. లీ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ సందర్శనలో విస్తరణ అధికారి రాజేష్ రైతులు గొడుగు యాదగిరి తదితరులు ఉన్నారు.

డ్రోన్‌తో పిచికారి

• రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్



ఇఫ్కో సంస్థ వారు అందించిన డ్రోన్‌తో పిచికారిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని కొండపోచమ్మ రైతు ఉత్పత్తి దారుల సంస్థ, రైతుల వరి పొలాల్లో డ్రోన్ ద్వారా పిచికారి చేసే యంత్రాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం కూలీల కొరత , తక్కువ కాలంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారి చేయడానికి ఈ డ్రోన్ ఉపయోగపడుతుందన్నారు. ఇఫ్కో సంస్థ సిద్దిపేట జిల్లా అధికారి చంద్రబాబు మాట్లాడుతూ రైతులు నానో యూరియాను వాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ ఉత్పత్తిదారుల సంస్థ సీఈవో శ్రీనివాస్ , వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్, రైతులు, హరి శంకర్, సాయిరెడ్డి, హరిశంకర్, బాలకృష్ణ, ఆంజనేయులు, వెంకటేష్, మహేష్,రమేష్, తదితరులున్నారు.

సపాయి కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన అధికారులు, మాజీ సర్పంచ్

నవతెలంగాణ-తొగుట



సపాయి కార్మికుని కుటుంబాన్ని అధికారులు, మాజీ సర్పంచ్ పరామర్శించారు. సోమవారం మండలంలోని చందాపూర్ గ్రామానికి చెందిన సపాయి కార్మికుడు బేజుగామ మల్లయ్య భార్య బేజుగామ మల్లవ్వ అనారోగ్యంతో మర ణించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీకాంత్, తొగుట (స్పెషల్ ఆఫీసర్) ఆర్ఐ అశోక్ రాజ్, పంచాయత్ కార్యదర్శి మహేశ్వరి సపాయి కార్మికుని కుటుంబాన్ని పరామ ర్శించారు. మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు పరామ ర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్ర మంలో మహిళా వివో లీడర్ లక్ష్మి, సిఏ స్వర్ణలత, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, కరోబార్ షాదుల్లా, ఆశా కార్యకర్త రాజకుల తదితరులు ఉన్నారు.

ప్రధాని పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టు..

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లాలో నేడు (మంగళవారం) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా.. సీపీఐ (ఎం) సంగారెడ్డి పట్టణ కార్యదర్శి ఎం.యాదగిరిని పోలీసులు ముందస్తు అరెస్టు చేసి సంగారెడ్డిటౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు. అయితే యాదగిరిని అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. వెంటనే ఆయన్ను విడుదల చేయాలి డిమాండ్ చేసింది. నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమెల మాణిక్ అన్నారు.

గౌడ సంఘం ఐక్యవేదిక పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం ఐక్యవేదిక పోస్టర్ హుస్నాబాద్ గౌడ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈనెల 10 తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాచెర్ల ప్రసాద్ గౌడ్ , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మాచెర్ల అంజన్న గౌడ్,హుస్నాబాద్ గౌడ సంఘం అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్ద బోయిన సుగుణమ్మ (48) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. సోమవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు ఆయన వెంట జుట్టు సుధాకర్, పెద్ద బొయిని ఎల్లం,రాములు,రమేష్, తదితరులున్నారు.

ట్రాక్టర్‌ను తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

నవతెలంగాణ-మిరు దొడ్డి



గుర్తుతెలియని దుండగులు ట్రాక్టర్ తగలబెట్టిన సంఘటన మిరుదొడ్డి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితులు స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన కూచంగారి దుర్గయ్య ట్రాక్టర్‌ను ఎప్పటిలాగే తన వ్యవసాయ పొలం వద్ద ఉంచారు. రాత్రిపూట ఎవరో గుర్తు తెలియని దుండగులు ట్రాక్టర్‌ను దగ్ధం చేశారు. ఇట్టి విషయంపై మిరుదొడ్డి ఎస్సై పరశురాం కేసు నమోదు చేసి దర్యాప్తు తెలిపారు.

నేడు పటాన్‌చెరులో మోడీ బహిరంగ సభ



• బండారి మహేష్.

నవతెలంగాణ- గజ్వేల్

పార్లమెంట్ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో నిర్వహించే మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని గజ్వేల్ మండలం బిజెపి అధ్యక్షులు బండారు మహేష్ అన్నారు. సోమవారం గజ్వేల్ లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షులు ఉప్పల మధుసూదన్ , మండల పార్టీ అధ్యక్షులు పాంజాల అశోక్ గౌడ్ పట్టణ మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్, పంజాల వెంకటేష్ గౌడ్, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ ఆనంద సాయి గౌడ్, మండల ఉపాధ్యక్షులు నడిగుప్పుల వినోద్ ,కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు మర్కాంటి ఎగొండ నాయకులు ఐల మహేందర్, శరత్ సంతోష్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు అనూష,రవళి

నవతెలంగాణ-చేర్యాల

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం హత్రాస్ పట్టణంలో ఈ నెల 6 నుంచి 13 వరకు జరగనున్న 52 వ ఉమెన్స్ పోటీలలో చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన తుంగ అనూష,గూడూరు రవళి పాల్గొననున్నట్టు హ్యాండ్ బాల్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి మహమ్మద్ రఫత్ ఉమర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా రఫత్ మాట్లాడుతూ తుంగ అనూష ఎస్‌జిఎఫ్ అండర్ 17 లో గోల్డ్ మెడల్ సాధించిన జట్టులోని సభ్యురాలు అని, ఆమె ఆరుసార్లు జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్నారని, రవళి రెండు సార్లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించి జిల్లా, మన ప్రాంత పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు.

ఇసుక అక్రమ డంపును పట్టుకున్న ఎస్సై



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల మండలంలోని కమలాయపల్లి, గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు ఏర్పాటు చేసిన ఇసుక అక్రమ డంపును మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ సోమవారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేసినా ఇసుక డంపులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా పిడి రైస్ అక్రమ రవాణా చేసినా , పేకాట, జూదం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా వారిపై చర్యలు తప్పవని ఆయన తెలిపారు. గ్రామాలలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే 100 డైల్ లేదా పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

పౌర పఠన కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

• అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్

నవతెలంగాణ-చేర్యాల

గ్రామీణ ప్రాంత యువతీ యువకులు పౌర పఠన కేంద్రాలను సద్వినియోగం చేసుకొని వివిధ పోటీ పరీక్షలకు కావలసిన విధంగా వినియోగించుకోవాలని జిల్లా అదనపు(స్థానిక సంస్థలు) కలెక్టర్ గరమ అగ్రవాల్ తెలిపారు. మండల పరిధిలోని చుంచనకోట, ముస్త్యాల గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌర పఠన కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్రవాల్ మాట్లాడుతూ పాఠశాలల సమయం ముగిసిన అనంతరం తప్పనిసరిగా గ్రంథాలయాలకు వెళ్లి కావలసిన తదితర పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇప్పటివరకు సిద్దిపేట జిల్లా వివిధ మండలాల్లోని 18 గ్రామపంచాయతీలకు పౌర పఠన కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేయగా అందులో ఇప్పటివరకు 13 ప్రారంభించుకున్నామని, ఇంకా ఏదేని గ్రామపంచాయతీ ఉచిత వసతి ఏర్పాటు చేస్తే అక్కడ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాఠకులకు గ్రామపంచాయతీ తరపున మంచినీటి, మరుగుదొడ్ల ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని ప్రత్యేక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో, మండల పంచాయతీ అధికారి ఎండీ. మహబూబ్ అలీ,మాజీ సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాజు,బి.రాజు,ప్రజలు పాల్గొన్నారు.



సీఎం గారు ఆడపిల్లలకు తులం బంగారం ఎక్కడ?

• 4000 పెన్షన్ అడ్రస్ లేదు
• గజ్వేల్ కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు

నవతెలంగాణ- గజ్వేల్

ఎన్నికల ముందు గొప్పలు చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ ల పేరిట ప్రజలను గారడి చేస్తున్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 19 వ వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు అన్నారు. సోమవారం ఆయన ఇంటిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆడపిల్లలకు పెళ్లిళ్ల చేసే సమయంలో తులం బంగారం ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. డిసెంబర్ 4న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక ఆడపిల్లకు కూడా తులం బంగారం పెట్టలేదని మహిళలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నందుకు తులం బంగారం పాట పాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మర్చిపోయినట్లు ఆయన విమర్శించారు. డిసెంబర్ రెండో వారం నుండి పెళ్లిలు అవుతున్నాయని ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి గమనించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా పెన్షన్స్ నాలుగు వేలకు పెంచుతామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పింఛన్లు సమయానికి ఇవ్వడం లేదని దీంతో వృద్దులు, వితంతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు అధికారం వచ్చేందుకు రేవంత్ రెడ్డి మాయమాట చెప్పినట్లు ఆయన విమర్శించారు.



రైతు సంక్షేమాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ -నంగునూరు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతు సంక్షేమాన్ని విస్మరిస్తుందని బీఆర్ఎస్ నాయకులు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు ఆరోపించారు. సోమవారం నంగునూరు మండలంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాగుల సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, సొసైటీ చైర్మెన్ కోల రమేష్ గౌడ్ మాట్లాడుతూ రైతు బంధు డబ్బులు డిసెంబర్ నెలలోనే విడుదల చేస్తామని నేటికీ జమ చేయడం లేదని విమర్శించారు. కాళేశ్వరం జలాల పంపిణీపై రాద్ధాంతం చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజల్లో ఉన్న పేరును చెడగొట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. ఉచిత కరెంట్ సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల లోవోల్టేజ్ తో బోరు, మోటార్ లు కాలిపోతున్నాయన్నారు.కాళేశ్వరం జలాలు విడుదల చేయకపోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి,బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి, ఎంపీటీసీ బెదురు తిరుపతి, నాయకులు మల్లయ్య, బాలు, రాము,సిద్దు, శ్రీదర్, రమేష్, కనకయ్య, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



జవాన్ చంద్రం సేవలు మరువలేనివి

• 20 సంవత్సరాలు ఆర్మీ ఉద్యోగం.
• పదవి విరమణతో గ్రామ ప్రజలు ఘన స్వాగతం.
• తొగుట సిఐ లతీఫ్

నవతెలంగాణ-రాయపోల్

గ్రామీణ ప్రాంతంలో నిరుపేద కుటుంబంలో జన్మించి, భారత సైనికుని వరకు ఎదిగిన అనాజిపూర్ కు చెందిన నీల చంద్రం సేవలు మరువలేనివని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామంలో ఆర్మీ జవాన్ నీల చంద్రం పదవీ విరమణ అభినందన సభను గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ లతీఫ్ మాట్లాడుతూ రాయపోల్ మండలంలోనే మొదటి సైనికునిగా పనిచేసిన నీల చంద్రం 20 ఏండ్లు పనిచేసి ఎంతో త్యాగం చేశాడన్నారు. ఆయన ఎదుగుదలకు తల్లిదండ్రులు, భార్య, పిల్లలు, స్నేహితులు ఎంతో సహకారాన్ని అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.నేటి యువత చంద్రంను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తాను సైనికుడుగా పనిచేస్తూనే ఆజాద్ ఆర్మీ అకాడమీని ఏర్పాటు చేసి 32 మంది సైనికులకు తయారు చేయడం గర్వకారణమన్నారు. స్వంత గ్రామంలో చంద్రం కోసం ఇంత పెద్ద ఎత్తున ప్రేమ పూర్వక సభను ఏర్పాటు చేసిన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. సైనికునిగా చేరాలనే మక్కువతో తాను భారత సైన్యంలో చేరడం జరిగిందని నీల చంద్రం తెలిపారు.సైనికునిగా ఎన్నో కష్టాలు పడినప్పటికీ భారత మాత బిడ్డగా గర్వించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, తొగుట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి,నాయకులు రాజగోపాల్, బిజెపి మండల అధ్యక్షులు రాజా గౌడ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి,బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి రామచంద్రం, బిజెపి నాయకులు నీల స్వామి, ప్రభాకర్ గౌడ్, గల్వ సంతోష్ రెడ్డి ముత్యం,బాలరాజు గౌడ్,





ఉపాధ్యాయులు షౌకత్ అలీ, మధుసూదన్, ఉపాధ్యాయుల బృందం,వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీని ఆవిష్కరించిన సీపీ

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట సీపీ అనురాధ చేతుల మీదుగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) డైరీని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. కేవీపీఎస్ డైరీ ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ డైరీలో మహనీయుల జీవిత ముఖ్య ఘట్టాలతోపాటు సమాజాన్ని చైతన్యపరిచే విధంగా ఫోక్సో చట్టం, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, షెడ్యూల్ కులాల అభివద్ధి నిధి చట్టం, అత్యాచారాల నిరోధక చట్టం, కేసులు సెక్షన్లు అట్రాసిటీ చట్టం అదేవిధంగా రాజ్యాంగంలోని ముఖ్యమైన ఆర్టికల్స్ లాంటి సమాచారం ఉందని.. ఇలాంటి డైరీ వల్ల చట్టాల పైన ప్రజలకు అవగాహన కలిగుతుందన్నారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు బక్కిలి బాలకిషన్ మాట్లాడుతూ.. కుల వివక్ష పోరాట సంఘం ఏర్పడి 24 ఏండ్ల కాలంలో.. అసమానతలు ఉండకూడదని కుల వివక్ష, లింగ వివక్ష నేరమని బడుగు బలహీనవర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలని అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ వస్తున్నదన్నారు. కులాంతర వివాహాలకు ప్రోత్సాహకం జీవో నెంబర్ 12 ను పోరాడి సాధించిందన్నారు. అదేవిధంగా దళితుల ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించడానికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పోరాడి సాధించిందన్నారు. సిద్దిపేట జిల్లాలో ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో దళితులను గుళ్ళల్లోకి రానివ్వకుండా గ్రామపంచాయతీ చట్టసభలలో వివక్షత



చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు నయా పైసా రాలే

• డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఎర్రటి ఎండలో చేతులకు పొక్కులొచ్చేలా పని చేస్తున్న ఉపాధి కూలీలకు నయా పైసా ఇప్పటి వరకు అందలేదని డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. సోమవారం గజ్వేల్ మండల పరిధిలోని జాలిగామ, వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలను సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో నెలలు గడుస్తున్నా పనిచేసిన కూలీలకు రూపాయి అందలేదని ఆవేదన వ్యక్తంచేశారు. గజ్వేల్ మండల్ జాలిగామ గ్రామ, తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పని నడుస్తున్న చోట కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ద్వారా కూలీలకు రెండుసార్లు ఫోటో దిగడం చాలా ఇబ్బందికి గురవుతున్నారన్నారు.



యాప్ ను వెంటనే రద్దు చేయాలని కూలీల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలు కూలీలకు చెల్లించాలని కోరారు.

కోటి తలంబ్రాల దీక్షలో రామకోటి సంస్థకు చోటు

నవతెలంగాణ-గజ్వేల్

భద్రాచల పుణ్యక్షేత్రంలో సీతారాముల కల్యాణానికి గోటితో వొలిచిన తలంబ్రాలు మాత్రమే ఉపయోగిస్తున్నామని భద్రాచలం ఏఈఓ శ్రవణ్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక రామకోటి రామరాజు కు తలంబ్రాలు వలచే అవకాశం మళ్ళీ దక్కిందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ధార్మిక సంస్థలను ఎంపిక చేయగా ఇందులో రామకోటి సంస్థ ఉండడం విశేషం అన్నారు.. తలంబ్రాలు గోటితో వొలిపించి తిరిగి దేవస్థానానికి అందించే అద్భుత అవకాశాన్ని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజానికి మళ్ళీ అవకాశం దక్కిందన్నారు. గత 25 సంవత్సరాల నుండి నిర్విరామంగా రామ నామమే ప్రాణంగా రామకోటి రాయిస్తున్న ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను భద్రాచల దేవస్థానం గుర్తించి కోటి తలంబ్రాల దీక్షలో స్థానం కల్పించిందన్నారు.. సోమవారం 150కిలోల గోటి తలంబ్రాలకు ప్రత్యేక పూజలు జరిపి భద్రాచల దేవస్థాన ఏఈవో శ్రవణ్ కుమారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుని దేవస్థానంలో శాలువా కప్పి ఘనంగా



సన్మానించి గోటి తలంబ్రాలు అందజేశారు.

17 లోక్‌సభ స్థానాల్లో బీజేపీదే విజయం

• బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమానంద్ రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలోని 17 లోక్ సభ స్థానాలలో బిజెపి విజయం సాధిస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమానందరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంగారెడ్డి జిల్లాకు రావడం శుభసూచకమన్నారు. అధికారిక కార్యక్రమాలతో పాటు బిజెపి భారీ బహిరంగ సభను పటేల్ గూడా లోని ఎస్సార్ స్టేడియంలో ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు మోడీ జిల్లాకు రావడం ఓ మంచి పరిణామం అన్నారు. జహీరాబాద్ మెదక్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవను ఉందన్నారు. నలుగురు ఎంపీలు ఉంటేనే తొమ్మిది లక్షల కోట్ల నిధులను కేటాయించారని 17 మంది ఎంపీలు ఉంటే ఎన్ని నిధులు వస్తాయో ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ కుటుంబ అవినీతి పార్టీ అని ఆరోపణలు చేశారు



అందులోని మంచి నాయకులకు బిజెపి పార్టీ స్వాగతం పలుకుతుందని తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ భారత విజయసంకల్ప సభ కు హాజరవుతున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలుకుతున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు గురువారెడ్డి, పులిమామిడి రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ రాజు గౌడ్ వాసు, నాగరాజు, పాల్గొన్నారు.